సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం 3, ఫిబ్రవరి 2025 | 8 పేజీలు



## జర్నలిస్టులకు ఎప్పుడూ అండగానే ఉంటా....

- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు సమస్య పరిష్కారం చేస్తా
- రాష్ట్రానికే ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళు రోల్ మోడల్
- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకుంటాం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఏ పద్ధతిలో మీకు ఇళ్ల స్థలాలు ఇస్తే భవిష్యత్తులో కూడా సమస్య రాకుండా ఉంటుందో అదే పద్ధతిలో ఇవ్వాలని మా ప్రయత్నం



2లో



# పేరు శంకరా.. బుద్ధి వంకర..!?

- చెప్పింది చేస్తే ఒకే..లేదంటే "ఫేక్"
- దళిత సంఘం పేరుతో అధికారులకు బెదిరింపులు
- దళిత అభ్యర్థులకే నష్టం చేస్తున్న వైనం..

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) - పేరులోనే శంకరా.. అని ఉంటుంది కానీ బుద్ధి మాత్రం అష్ట వంకర్లుగా ఆలోచిస్తుంది. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో నివాసం ఉంటూ తనకు తిరుగే లేదంటూ గప్పాలకు పోతూ దళిత సంఘం పేరుతో అధికారులను సైతం బెదిరింపులకు గురి చేస్తూ పబ్బం గడుపుకుంటున్న ఆ వ్యక్తి పేరు శంకరుడే. తాను చెప్పినట్లు ఎవరైనా చేయాలని లేదంటే అది మొత్తం ఫేక్ గా సృష్టిస్తూ పట్టణంలో హల్చల్ చేస్తుంటాడా శంకరుడు.. అయితే ఉన్నత చదువులు చదువు కొని ఎంతో మంది ఎస్ సి, ఎస్ టి, బిసి, మైనార్టీ కి చెందిన అభ్యర్థులు ఉద్యోగాల కోసం ఏదో ఒక ప్రైవేట్ ఏజెన్సీని పట్టుకొని ఉద్యోగాలు సాదించుకుంటే ఓర్వలేక అవి తప్పుడు ఏజెన్సీలు అంటూ ఆ ఏజెన్సీలపై ధనార్జనకు పాల్పడ్డరంటూ తప్పుడు ఆరోపణలు చేస్తూ సంబంధిత అధికారులకు ఆ శంకరుడు ఫిర్యాదు చేస్తుంటాడని బాధిత అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే తాను చెప్పిన విధంగా నడుచుకోకపోతే పేరు ప్రతిష్టలు ఉన్నఏజెన్సీ ల యాజమాన్యాల పై అసత్య ఆరోపణలు చేస్తుంటాడని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థ కు అనుబంధంగా నడుస్తున్న కాంట్రాక్టు ఉద్యోగాలు చేస్తున్న వారిని సైతం బెదిరింపులకు గురి చేస్తూ ఆర్థిక లబ్ది పొందుతున్నాడని కూడా వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు సదరు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉన్న కాంట్రాక్టర్లు, ఉన్నతాధికారులు, జీఎం స్థాయి అధికారులు కూడా ఆ శంకరుడే చెప్పినట్లు నడవాలంటూ హెచ్చరికలు చేస్తున్నాడంటూ సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

2వ పేజీలో...



# వాగును తవ్వేస్తున్నారు, ఇసుకను తోడేస్తున్నారు

2లో

సుజాతనగర్, సూర్య(మేజర్ న్యూస్) - డబ్బు సంపాదనే ధ్యేయంగా ఇసుక కోసం వాగులను జెసిబి యంత్రాల సాయంతో తవ్వి ప్రకృతి సంపదను కొందరు కేటుగాళ్ళు కొల్లగొడుతున్నారు. సుజాతనగర్ మండలం లోని సుజాతనగర్ నుండి లక్ష్మీదేవి పల్లి రోడ్డు లోని ఎదుళ్లవాగులో అక్రమార్కులు పగలు జేసిబి ల సాయంతో వాగులో ఇసుకను తోడేసి కుప్పలుగా చేసి రాత్రి సమయంలో ట్రాక్టర్లు తో తరలించి ఒక్కో ట్రాక్టర్ కు రూ 3500 నుండి రూ 4000 లు చొప్పున సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో ట్రాక్టర్ కు రెండు టూ వీలర్లు ట్రాక్టర్ కు ముందు, వెనుక ఎస్కార్ట్ గా ముందుకు సాగిపోతాయి. వాగు నుండి ఇసుక రవాణా జరిగే ప్రాంతం వరకు కాపలా దారులు కొన్నికొన్ని ప్రదేశాలలో ఉంటూ అధికారులు ఎవరైనా వస్తే వెంటనే ట్రాక్టర్ ను దాచేస్తారు.




- గ్రామసభ ఏర్పాటు అంటూ రాత్రి సీక్రెట్ ప్రచారం
- అర్ధరాత్రి సంతకాల సేకరణపై అనేక అనుమానాలు
- అయోమయంలో పంచాయతీ ప్రజలు

# తేగడ పంచాయతీలో ఏం జరుగుతుంది..??

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- తేగడ పంచాయతీలో పరిధిలో ఏం జరుగుతుందనే అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.ఇందుకు కారణం గత వారం రోజులుగా జరిగిన పరిణామాలనే చెప్పాలి.ఇసుక ర్యాంప్ ప్రారంభించడంలో బాగంగా గ్రామ సభ ఏర్పాటు చేస్తున్నామంటూ టముకు వేయించకుండా, మైక్ ఎనౌన్స్ మెంట్ చేయకుండా రహస్యంగా ప్రచారం నిర్వహించడం అనేక అనుమానాలకు దారితీసిందనే చెప్పాలి. గ్రామ సభ ఏర్పాటు చేసేముందు కనీసం వారం రోజుల ముందే బహిరంగ ప్రచారం నిర్వహించాలి కానీ పంచాయతీ అధికారులు ఏ ప్రచారం నిర్వహించకుండానే తూతూమంత్రంగా నడిపించాలని చూసారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గ్రామ సభ ఏర్పాటు అంటూ ఆనోటా ఈనోటా జోరుగా ప్రచారం మాత్రం జరిగింది.పంచాయతీ ప్రజలకు సైతం రాత్రి 8 గంటల తరువాత కొందరు పంచాయతీ సిబ్బంది వచ్చి కబుర్లు పెట్టారు.

2వ పేజీలో...

# పేరు శంకరా.. బుద్ది వంకర... !!??

మొదటి పేజీ తరువాయి

సింగరేణి సంస్థలో కాంట్రాక్టు పద్దతిలో ఉద్యోగాలు పొందిన వారి పై ఉన్నతాధికారులకు బెదిరింపు లేఖలు వ్రాస్తూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడా... శంకరుడు?.ఉన్నత చదువులు చదువుకున్న వారు తమకున్న ప్రతిభ పాటవాలను ప్రదర్శించి కాంట్రాక్టు పద్దతిలో ఉద్యోగం పొందిన వారిని కూడా మీకు ఈ ఉద్యోగం ఎలా వచ్చింది ? ఎంత డబ్బులు ముట్టజెప్పారు ?.. అంటూ అడ్డగోలు ప్రశ్నలు వేస్తూ వారిని భయకంపితులను చేస్తున్నాడని కూడా విమర్శలు ఉన్నాయి. అదేవిధంగా తనకు అనుకూలంగా ఉండే ఎస్ సి వర్గానికి చెందిన ఒకరు..ఇద్దరినీ ప్రోత్సహించి వారితో కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధీనంలో ఉన్న కమీషన్లకు ఫిర్యాదు చేయకపోయినా చేసినట్లుగా అధికారులకు అందించే ఫిర్యాదుల్లో పేర్కొంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఈ శంకరుడు చేస్తున్న తప్పుడు వ్యవహారాల పై వరుస కథనాలు మీ సూర్య పత్రిక లో వెలువడనున్నాయి.

# వాగును తవ్వేస్తున్నారు, ఇసుకను తోడేస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

అడపాదడపా సమాచారంతో అధికారులకు ఇసుక ట్రాక్టర్లు, జేసిబి లు పట్టుబడిన సందర్భాలు ఉన్నపటికి కేసులకి, జరిమానా కు బయపడని అక్రమార్కులు తిరిగి అదే పని చేస్తున్నారు. వాగుల్లో యంత్రాలతో గుంతలు చేస్తూ వాగు రూపురేఖలు మారుస్తున్నారని పర్యావరణ వేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా దొరికే ఇసుకలో నాణ్యత లేకపోయినా గోదావరి ఇసుకతో పోల్చుకుంటే తక్కువ దరకు వస్తుందనే ఇక్కడ దీనిని వాడుతున్నారు. దీంతో అక్రమార్కులకు మూడు జేసిబిలు ఆరు ట్రాక్టర్లు గా ఉంది. ఒక ట్రాక్టర్ కు ఒక్క రాత్రిలో 10 ట్రిప్పులు ఇసుక తోలడం వల్ల రూ 25వేల వరకు లాభం రావడంతో దీన్నే వృత్తిగా సాగిస్తున్నారు. సులువైన పనికి ఇంత లాభం రావడంతో కేసులకు సైతం బయపడకుండా సాగిపోతున్నారని స్థానికుల వాధన. పట్టుబడిన సందర్భంలో తక్కువ మొత్తంలో జరిమానా ఉండడం కూడా వారికి కలిసి వస్తుందని , దొరికే దొంగ లేకపోతే దొర అనే చందంగా ఇసుక రవాణా సాగుతుంది. అక్రమ ఇసుక రవాణా ను కట్టడి చేసి పర్యావరణాన్ని కాపాడాలని పర్యావరణ వేత్తలు కోరుకుంటున్నారు.

## ఉనికిని కాపాడుకోవడం కోసం రేగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు

### గత పదేళ్ళలో బీఆరెస్ పార్టీ ప్రజలకు చేసిందేమి లేదు.

### ప్రభుత్వ పథకాలు అనుచెరులకే ఇచ్చుకుని పేద ప్రజలకు అన్యాయం చేసారు.

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాయం రామ నరసయ్య.



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తన ఉనికిని కాపాడుకోవడం కొరకు అనుజిత వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామ నరయ్య అన్నారు. పినపాక శాసనసభ్యులు పాయం ఆదేశానుసారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కో ప్రచార కమిటీ అధ్యక్షు లు వాసం శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో రేగా పర్యటిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీ లపై నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తూ ప్రజల్ని తప్పు దోవ పట్టించే ప్రయత్నం మానుకోవాలన్నారు. గత టిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని పథకాల మాటున ప్రజాధనాన్ని దోచుకున్నది మీరు కాదా అని ప్రశ్నించారు దళితులకు మూడు ఎకరాల భూమి అని చెప్పి అర్హులైన వారికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా తెలంగాణ ప్రజలపై లక్షల కోట్లు అప్పులు చేసి గత మంత్రులు ఎమ్మెల్యేలు పంచుకున్నారని ఆరోపించారు. గతంలోనే బట్టుపల్లి నుండి మామకన్ను వరకు రోడ్డు, బిర్జిలకు పాయం వెంకటేశ్వర్లు తీసుకొచ్చిన రోడ్లు బ్రిడ్జిల నిధులను గతంలో ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న రేగా కాంతారావు విస్మరించి పనులు పూర్తి చేయకుండా కాలయాపన చేయడంతో నిధులు వెనక్కి వెళ్లడం జరిగిందని ఈ విషయమై మరల శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మళ్లీ ప్రణాళికలు సిద్ధం చేసి ఆ శాఖ మంత్రి కి , ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం కూడా జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు బి ఆర్ ఎస్ నాయకులు చేసిన దందాలు నాలుగు గోడల మధ్య దళిత బంధు బీసీ బందు కుట్టు మిషన్ల పంపిణీ లాంటి సంక్షేమ పథకాలను అమ్ముకోవడం అది కూడా బిఆర్ఎస్ పార్టీ నాయకులకే ఇచ్చుకోవడం ఎవరు ముందు డబ్బులు ఇస్తే వారికి అమ్ముకోవడం ప్రజలందరికీ తెలుసునన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో అలాంటి అవినీతికి తావుఉండదు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని అబద్ధాలు చెప్పినా ఎన్ని కుట్రలు పన్నిన ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడిన ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కార్యదర్శి గుంతోజు సదానంద చారి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాసం శ్రీనాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అతహర్, తులం ముత్తిలింగం, సిరినోముల శ్రీనివాసరావు, భరత్ గొగ్గెల భాస్కర్, ఎస్ కే పర్వీన్, కే సునీత, మడత కుమారి, కోనేటి వీరభద్రాచారి, మోకల శేఖర్, భద్రం,చింత బాలకృష్ణ,బూర్ణ రవి, వజ్జ నరేష్, పాల్గొన్నారు.

# తేగడ పంచాయతీలో ఏం జరుగుతుంది..?

మొదటి పేజీ తరువాయి



పంచాయతీ నుండి గ్రామసభ అంటూ రాత్రి పిలుపు రావడం బుధవారం ఉదయం గ్రామసభలో కోరం రాలేదని వాయిదా వేయడం అనేక సందేహాలకు దారితీసిందనే చెప్పాలి! కట్ చేస్తే గ్రామసభ అంటూ జరిగిన ప్రచారం అబద్దమని కేవలం గ్రామసభ ఏర్పాటు కోసం ముందస్తు సమావేశం మాత్రమేనని అధికారులు తెలపడంతో ప్రజలు విస్మయానికి గురి అయ్యారు. అయితే గ్రామసభ ఏర్పాటుపై అటు పంచాయతీ ప్రత్యేక అధికారి ఇటు పంచాయతీ కార్యదర్శి పొంతనలేని సమాధానాలు చెప్పారు.గ్రామసభ ఏర్పాటు కోసమే ప్రజలకు కబురు పెట్టామని మొదట తెలిపిన పంచాయతీ కార్యదర్శి తనకు సరైన సమాచారం తెలియదని మళ్ళీ సమాధానం ఇచ్చారు.జిల్లా సాండ్ అధికారుల నుండి ఓ ప్రొసీడింగ్ కాపీ అందుకున్నట్లు తెలిపారు. బుధవారం వాయిదా పడిన పీసా గ్రామసభను తిరిగి శనివారం నిర్వహించగా జంగాలపల్లి ,బోటుగూడెం,మేడువాయి గ్రామాలకు చెందిన గిరిజనుల నిరసనలతో రసాభాసగా ముగిసింది.2020లో ఎటువంటి గ్రామసభ నిర్వహించకుండానే గ్రామంలోని గిరిజనులకు తెలియకుండానే కమిటీ ఏర్పాటు చేసారని గిరిజనులు ఆగ్రహం వ్యక్తంచేశారు.సభ్యులు ప్రశ్నిస్తుండగా ఈ సభలో ఆమోదించాక పోతే మళ్ళీ ఇసుక రీచ్ మంజూరు అవడానికి నాలుగు సంవత్సరాలు పడుతుందని ప్రత్యేక అధికారి చైతన్య ప్రశ్నించిన గిరిజనులను అయోమయ స్థితిలో నెట్టే ప్రయత్నం చేశారు. కమిటీలో తమ గ్రామాలకు చెందిన సభ్యులను చేర్చమని జంగాలపల్లి ,బోటుగూడెం గ్రామాలకు చెందిన గిరిజన మహిళలు డిమాండ్ చేయగా వారి డిమాండ్ ను నిరాకరించడంతో వారు సభను బహిష్కరించి వెనుదిరిగగా మిగిలిన సభ్యులతోనే తీర్మానం చేసారు. తీర్మానం కోసం అమోదం తెలిపేందుకు చేతులెత్తమని సభ్యులకు తెలుపగా కొందరు సభ్యులు రెండు చేతులూ ఎత్తితే కొందరు సభ్యులు బాయ్ కాట్ చేయగా 70మంది సభ్యులు కూడా లేని సభలో 133 మంది ఆమోదం తెలిపినట్లుగా తీర్మానం చేయడం సభను నిర్వహించిన అధికారుల పనితనమేమిటో స్పష్టమవుతుందని సభను బహిష్కరించిన గిరిజన మహిళలు అంటున్నారు. అధికారులు రేజింగ్ కాంట్రాక్టర్లతో లాలూచీ పడ్డారని వారు ఆరోపించారు. పీసా గ్రామ సభకు మండల స్థాయి అధికారులైన ఎంపిడిఓ, తహసిల్దార్, ఎంపిఓ లు రాకపోవడం గమనార్హం. ఈ విషయమై ఎంపిడిఓ ను వివరణ కోరగా పీసా గ్రామసభ గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని ఆయన తెలిపారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా గ్రామసభ ఎలా జరిగిందని ఆయనే ప్రశ్నించడం గమనార్హం.

### రహస్యంగా సంతకాల సేకరణ వెనుక ఆంతర్యం ఏమిటి?

మంగళవారం రాత్రి కొందరు పంచాయతీ సిబ్బంది ఇంటికికి తిరుగుతూ గిరిజన ప్రజల నుండి సంతకాలు సేకరించినట్లు తెలిసింది.కొందరి సంతకాలు మాత్రమే సేకరించడంతో మరికొందరు ప్రశ్నించినట్లు తెలిసింది..అసలు పంచాయతీలో ఏం జరుగుతుందో అర్థం కాక ప్రజలు తలలు పట్టుకుంటున్నారు.ఇదిలా ఉంటే శ్రీ వీరభద్ర గిరిజన మహిళా సొసైటీ పేరిట ఇసుక ర్యాంప్ మంజూరు అవ్వడంతో దాన్ని సీక్రెట్ గా ప్రారంభించడంలో భాగంగానే రహస్యంగా సంతకాలు సేకరించడం జరిగిందనే ప్రచారం సాగుతోంది.ర్యాంప్ ఎప్పుడు మంజూరు అయ్యింది ఎప్పుడు సర్వే నిర్వహించారు.అనే విషయాలు తేగడ ప్రజలకు సైతం తెలియకపోవడం గమనార్హం.రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా అనే తీరుగా తెరవెనుక వ్యవహారం నడిపే వారి శైలి ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# జర్నలిస్టులకు ఎప్పుడూ అండగానే ఉంటా..





**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :** భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు , లీగల్ ఇష్యూస్ రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనేదే తమ అభిమతమని రాష్ట్ర రెవిన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం లో తనని కలిసిన జర్నలిస్టులతో మంత్రి పొంగులేటి సుదీర్ఘంగా చర్చించారు సీఎం రేవంత్ రెడ్డి, తాను ఇదే సంకల్పతో ఉన్నామని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇద్దామని అనుకున్నామని , అదే సమయంలో సుప్రీంకోర్టు తీర్పు వచ్చిందని , దీంతో ప్రక్రియ ఆగిపోయిందని తెలిపారు. జర్నలిస్టులలో పేద, బీద ,బలహీన వర్గాలకు చెందిన వారే ఉంటారని, మీరు చెల్లించే డబ్బులు తీసుకోవడం ప్రభుత్వానికి పెద్ద విషయమేమీ కాదని, అయితే ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా చేసిన తర్వాతే తీసుకుంటామని స్పష్టం చేశారు. అది కూడా ఎంతో దూరంలో లేదని, ఇప్పటికే ప్రభుత్వం ఓ కసరత్తు చేస్తుందని, ఖమ్మం జిల్లా నుంచే ఆ ప్రక్రియను మొదలు పెడతామని హామీ ఇచ్చారు. రెవెన్యూ , సమాచార శాఖలకు చెందిన మంత్రిగా ఇప్పటికే తనకు స్పష్టత ఉందని, అధికారులతో కూడా సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. ఏ పద్ధతిలో చేస్తే జర్నలిస్టు సమాజానికి మేలు జరుగుతుందో , అదే పద్ధతిని అనుచరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి....కొంతమంది తన చెవిలో జోరీగ లాగా ఎన్ని చెప్పినా వినిపించుకోలేదని, భవిష్యత్తులో కూడా వినిపించుకోనని కుండ బద్దలుకొట్టారు. తాను, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లప్పుడు జర్నలిస్టులో పక్షానే ఉంటామని మరో మారు స్పష్టం చేశారు. జర్నలిస్టులతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసిన మంత్రి పొంగులేటి.. భవిష్యత్తులో కూడా ఇదే సహకారాన్ని కొనసాగిస్తానని చెప్పారు. జర్నలిస్టుల ముఖ్య నాయకులు , మూడు ప్రధాన సంఘాలు ఇంత పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అతి కొద్ది రోజుల్లోనే శుభవార్త వింటారని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాస్ రెడ్డి తో ఫోన్ సంభాషణ జరిపిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పై స్పష్టమైన విధివిధానాలను , ఒక రూట్ మ్యాప్ ను తయారు చేయాలని ఆదేశించారు. జర్నలిస్టు ప్రతినిధి బృందం వచ్చి కలుస్తుందని వారితో చర్చించి న్యాయపరమైన లాంటి చిక్కులు లేకుండా భవిష్యత్తులోనూ సమస్యలు రాకుండా ఉండే విధానాన్ని రూపొందించాలని సూచించారు. అనంతరం మూడు సంఘాల ప్రధాన నేతలతో కూడిన జర్నలిస్టు ప్రతినిధి బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ నారాయణ, టి యు డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టి .డబ్ల్యు.జే.ఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టీజేఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు ,ప్రధాన కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు , ప్రధాన పత్రికల బ్యూరోలు నలజాల వెంకట్రావు, వెలుగు ప్రశాంత్ రెడ్డి, నమస్తే తెలంగాణ జిల్లా బ్యూరో మాటేటి వేణుగోపాలరావు,మనం పత్రిక బ్యూరో నామా పురుషోత్తం, సూర్య బ్యూరో పసుపులేటి సత్యనారాయణ, వార్త స్టాఫర్ లు గుద్దేటి రమేష్ బాబు, మొయినుద్దీన్, సూర్య స్టాపర్లు చెరుకుపల్లి శ్రీనివాసరావు, మేడి రమేష్, సూర్య రిపోర్టర్ పేరబోయిన పుల్లారావు ,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా స్టాపర్లు టీవీ9 నారాయణ, ఎన్టీవీ భూపాల్, సాక్షి టీవీ మహేందర్, బిగ్ టీవీ భాస్కర్ , అమ్మ టీవీ ఉపేందర్ టౌన్ రిపోర్టర్లు, కెమెరామెన్ అసోసియేషన్ ఆలస్యం అప్పారావు, ఫోటోగ్రాఫర్లు , మహిళా జర్నలిస్టులు ఈశ్వరి, మధులత, జర్నలిస్ట్ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# దక్షిణ భారతదేశమంటేనే బిజెపికి చిన్నచూపు



**అశ్వారావుపేట, సూర్య, (మేజర్‌న్యూస్)–** దక్షిణ భారతదేశమంటేనే బిజెపి ప్రభుత్వానికి మొదటి నుండి చిన్నచూపు అని అశ్వారావుపేట బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గతంలో కూడా దేశంలో 142 మెడికల్ కాలేజీలు ఇస్తే తెలంగాణకు ఒక్క కాలేజీ కూడా ఇవ్వలేదని అన్నారు. మెడికల్ పిజి కళాశాలల విషయంలో కూడా ఇదే జరిగిందని పేర్కొన్నారు. దక్షిణాదిలో రాష్ట్ర ప్రభుత్వాలే నిధులు పెట్టుకొని కాలేజీలు, ఆస్పత్రులు నడుపుతుంటే ఇప్పుడు మెడికల్ కాలేజీ సీట్లలో 50శాతం స్థానిక కోటా ఉండదు అంటే తీవ్ర అన్యాయం చేయడమే కదా అని అన్నారు. తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నారని అయినా బడ్జెట్‌లో రాష్ట్రానికి సాధించింది ఏమీ లేదని తెలిపారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంలో దారుణంగా విఫలమయ్యాయని ఆరపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాషరావు, మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, నియోజవర్గ యువజన భాగంగా అధ్యక్షుడు మోటూరి మోహన్, టౌన్ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ, తాళం సూరి. చిప్పనపల్ల బజారయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరప్రదేశ్ నేషనల్ కోఆర్డినేటర్‌తో ప్రచారంలో పాల్గొన్న గౌస్ మొయినుద్దీన్



**ఇల్లందు సూర్య( మేజర్ న్యూస్)–** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసీసీ నియమించిన కో అబ్జర్వర్ మహమ్మద్ కాజా గౌస్ మోహినిద్దీన్ ఆదివారం ఉత్తర ప్రదేశ్ నేషనల్ కోఆర్డినేటర్ జావేద్ అన్సారీ తో ఢిల్లీ పురవీధుల్లో ప్రచార నిర్వహించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఘనవిజయం సాధిస్తారన్న ఆశాభవాన్ని గౌస్ వ్యక్తం చేశారు. స్వర్గీయ మాజీ మంత్రి షీలా దీక్షిత్ కుమారుడైన సందీప్ దీక్షిత్ విజయం ఖాయమని అన్నారు. ప్రచార కార్యక్రమంలో ఉత్తర ప్రదేశ్ ఓబీసీ విభాగం సెక్రెటరీ ప్రేమ్ చంద్ చౌహన్, ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు జగదీష్ పాండే తదితరులు పాల్గొనట్లు గౌస్ మొయినుద్దీన్ తెలిపారు.

# ఎస్ సి ల ఏబిసిడి వర్గీకరణ అమలుకై లక్ష డప్పులు, వెయ్యి గొంతుకలు





### వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా మాదిగ నేత చంగల గురునాధం

### 10డప్పులు అందచేసిన మోదుగు దేవదాస్(డిడి)

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, మాదిగ ప్రజా ఉద్యమ నాయకులు మంద కృష్ణ మాదిగ ఈ నెల 7న హైదరాబాద్ లో తలపెట్టిన లక్ష డప్పులు,వేయి గొంతుకలు కార్యక్రమంలో భాగంగా చలో హైదరాబాద్ కు సంబందించిన వాల్ పోస్టర్ ను జిల్లా మాదిగ నాయకులు చంగల గురునాథం మాదిగ ఆదివారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జూలూరుపాడు మండల అధ్యక్షుడు దెబ్బెందుల సాయికుమార్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ రాష్ట్రంలో అమల అయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని ప్రకటించిన లక్ష డప్పులు,వేయి గొంతుకలు కార్యక్రమానికి మండల పరిధిలోని మాదిగ ప్రజానీకం,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు హైద్రాబాద్ లో లక్ష డప్పులు వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శన ర్యాలీ కొరకు హైదరాబాద్ లొ ఉంటున్న జూలూరుపాడు వాసి మోదుగు దేవాదాస్(డిడి)తన బాధ్యతగా 10 డప్పులను అందించారు.డిడి కి ఎమ్మార్పీఎస్ జూలూరుపాడు మండల కమిటి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలలిపారు.ఈ కార్యక్రమంలొ గార్లపాటి రాంబాబు, చంగల నరసింహారావు, గార్లపాటి శివ, బద్రి, విసనపల్లి నాగరాజు, సముద్రాల పవన్ కుమార్, నేలల ప్రదీప్, నిఖిల్, రంజిత్, వికాస్, వెంకట్, నాగరాజు, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే కనకయ్య ఆధ్వర్యంలో ధర్నా





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో నిధుల కేటాయిచక పోవడాన్ని నిరసిస్తూ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో సోమవారం జెకె సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసే కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు వార్డు మెంబర్లు కౌన్సిలర్లు అన్ని శాఖల అధ్యక్ష కార్యదర్శులు ప్రజా సంఘాల నాయకులు తరలిరావాలని ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డేనియల్, ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో వలె ఈసారి కూడా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయించకపోవడం కేంద్ర బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పై కక్ష సాధింపు చర్య నే నని వారన్నారు. ఈ సారి అయినా తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో నిధుల కేటాయింపులు ఉంటాయి అని ఎదురు చూస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గుండు సున్న పెట్టిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బడ్జెట్లో కేటాయింపులు లేవు కదా అసలు తెలంగాణ రాష్ట్రాన్నే మర్చి పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్టానం పిలుపుమేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ధర్నా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. అందులో భాగంగానే సోమవారం ఇల్లందులోని జెకె అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి బడ్జెట్ కేటాయింపులో నిధులు కేటాయించక కపోవడం పట్ల నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసే కార్యక్రమం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, మాజీ వార్డ్ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఐఎన్ టియుసి నాయకులు, తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు.

# వారేవా... త్రిష

### జిల్లా పేరును ప్రపంచానికి చాటావు

### ప్రపంచ కప్ లో అత్యుత్తమ ప్రదర్శన

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** మలేషియాలో జరిగిన అండర్ 19 మహిళల ప్రపంచ కప్ ఫైనల్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వాసి గొంగడి త్రిషకు జిల్లా ప్రజలందరి తరఫున జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅండర్ 19 మహిళల ప్రపంచ కప్ టోర్నమెంట్ లో నిలకడగా రాణిస్తూ జిల్లా పేరును ప్రపంచ వేదికలో నిలబెట్టి, ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో అద్భుతంగా రాణించి బౌలింగ్, బ్యాటింగ్ లో ఉత్తమ ప్రదర్శన చేసిందని అన్నారు. ఇండియన్ టీం అండర్ 19 ప్రపంచ కప్ సాధించడానికి ముఖ్య కారణమై ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా నిలిచినందుకు త్రిషకు జిల్లా ప్రజలందరి తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆమె మలేషియా నుంచి జిల్లాకు వచ్చిన తరువాత ఆత్మీయ స్వాగత ఏర్పాట్లు చేయడంతో పాటు ఘనంగా సత్కరించినున్నట్లు కలెక్టర్ తెలిపారు.




# మాజీ ప్రజా ప్రతినిధులు ఇంట్లో మున్సిపల్ వర్కర్స్ పనిచేయకుండా చూడండి

### సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్



**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం మున్సిపాలిటీలో గత నెల మున్సిపల్ పాలకవర్గం గడువు ముగిసినప్పటికీ అనేక వార్డులలో మున్సిపల్ కార్మికులు ఆయా మాజీ ప్రజాప్రతినిధుల ఇండ్లలో పని చేస్తుండడం బాధాకరమని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మున్సిపల్ వర్కర్స్ ను వార్డులలో ప్రజా అవసరాల కోసం ఉపయోగించుకోవాలని ఇన్చార్జి వార్డు ఆఫీసర్స్ ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ఇన్చార్జి వార్డ్ ఆఫీసర్స్ మరియు సంబంధిత మున్సిపల్ అధికారులు మాజీ ప్రజా ప్రతినిధుల మీద ప్రతి అవసరానికి సలహాలు సూచనలకు ఆధారపడకుండా అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజలతో ప్రభుత్వ అధికారులు నేరుగా సంబంధాలు కొనసాగించాలని అప్పుడే సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించబడతాయని అధికారుల దృష్టికి వస్తాయని ఆయన తెలిపారు. మున్సిపల్ వర్కర్లను ప్రజా అవసరాలకు కాకుండా మాజీల ఇండ్లలో అవసరాలు తీర్చేందుకు ఎక్కడ కనిపించిన అలా తమ దృష్టికి వచ్చిన ఊరుకునేది లేదని దీనిపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మారప్పగూడెం గ్రామంలో పెనుబల్లి నాగేశ్వరరావు కుమారుడు నరసింహారావు వివాహ వేడుకలో బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలను అందజేసారు .ఈ కార్యక్రమంలో తాటి చంద్రం, కోంద్రు పాపారావు,వీరభద్రం, కోంద్రు నాగేశ్వరరావు, తాటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం



**రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కు కొత్వాల స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ది చేకూరే ఎలాంటి పథకం లేదన్నారు. తెలంగాణాలో చేపట్టే పలు అభివృద్ధి పథకాలకు సాయం అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్ధనను కేంద్రం పెడచెవిన పెట్టిందన్నారు. ఏదేమైనా బడ్జెట్ లో చిల్లిగవ్వ ఇవ్వకుండా కేంద్రం తెలంగాణా ప్రజలను మోసం చేసిందన్నారు. రాష్ట్రం పట్ల, సామాన్యుల పట్ల కేంద్ర చూపిన వివక్షతో ప్రజలు ఆగ్రహంతో వున్నారని, కేంద్రానికి, బీజేపీ కి తగిన బుద్ధి చెప్తారని కొత్వాల అన్నారు.

# బడ్జెట్లో తెలంగాణకు మొండి చెయ్యి

**రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి**



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రూ 50.65 లక్షల కోట్లయితే తెలంగాణకు, మైనార్టీ లకు మొండి చేయి చూపించడాన్ని బీహార్ రాష్ట్రం పై తల్లి ప్రేమ చూపించారని రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి ఒక ప్రకటనలో ఆరోపించారు. మధ్యతరగతి వ్యక్తిగత ఆదాయపు పన్ను రూ 12 లక్షలు సెక్షన్ 87 ఏ రిబేట్ పెంచుతూ 75000 చేయడం మధ్యతరగతికి కొంత ఊరాటం కలిగిందని, అయితే మోడీ వచ్చిన 11 సంవత్సరాల తర్వాత ఇదే మొదటిసారని మధ్యతరగతి పై చూపిన ప్రేమ అని చెప్తూ దేశ జనాభాలో 8.5 కోట్ల మంది 6.63% ఇన్కమ్ టాక్స్ పేయర్స్ ఉన్నారని వీటిలో జీరో టాక్స్ పేయర్ ఐదు కోట్ల మంది ఉంటారన్నారు. మధ్యతరగతి కేవలం 2.3% టాక్స్ పేయర్స్ ఉన్నారని ఆర్థిక మంత్రి రూ 12 లక్షలు వరకు నో టాక్స్ చెప్తూ ఆనంద పడుతున్నారని. వ్యవసాయ రంగానికి మైక్రో , చిన్న తరహా పరిశ్రమలకు, వ్యవసాయ రంగానికి తెలంగాణ రాష్ట్రానికి, మైనారిటీలకు మొండి చేయి చూపించారని అయన ఆవేదన వ్యక్తం చేసారు.

# నేటి నుండి ప్రారంభం కానున్న జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్



**పినపాక సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో గత 15 సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నేటి నుండి ప్రారంభం కానుంది. నియోజకవర్గ వ్యాప్తంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఫ్రంట్ లైన్ వారియర్స్, జర్నలిస్టులు ఈ క్రికెట్ టోర్నమెంటుకు హాజరు అవతారని పినపాక జర్నలిస్టులు తెలిపారు. గోపాలరావుపేట గ్రామ వద్ద పూర్తిస్థాయిలో పిచ్ ను అందుబాటులోకి తెచ్చినట్లుగా తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించే ఈ క్రీడలకు ప్రతి ఒక్కరూ తమ ఐడి కార్డు చూపించాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మ్యాచ్ లు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నాగేందర్, భరత్, లక్ష్మణ్, సంతోష్, శంకర్, సుధాకర్ రెడ్డి,మహేష్, బిటిపిఎస్ ఉద్యోగి సిద్దెల హుస్సేన్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కట్టం రాముడు చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)** – అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందిన కోపరేటివ్ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప తండ్రి కట్టం రాముడు దశదిన కర్మ కార్యక్రమంలో ఆదివారం మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని మృతుడు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాముడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడితోపాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి వలీ పాషా, టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు గడ్డిపాటి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లెక్కల్లో ఉమ్మడి జిల్లాకు దక్కని కేటాయింపులు

**మళ్లీ నిరాశపరిచిన బయ్యారం ఉక్కు అంశం**

**ప్రతిపాదిత రైల్వే లైనులకు దక్కని నిధులు**

**సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర బడ్జెట్ లెక్కల్లో ఉమ్మడి జిల్లాకు కేటాయింపులు దక్కలేదని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. పట్టణ పరిధిలోని 16 వ వార్డు సోనియా నగర్ లో సిపిఐ గ్రామ శాఖ మహాసభ భూక్య బిక్కులాల్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విశ్వనాథం పాల్గొని మాట్లాడుతూ ఎప్పటిలాగే ఈసారి కూడా కేంద్ర బడ్జెట్లో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన కీలక అంశాలకు చోటు దక్కలేదని, ప్రధానమైన సమస్యలకు కూడా ఎటువంటి పరిష్కారం లభించలేదని, ముఖ్యంగా రాష్ట్ర విభజన హామీల లో ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశం ప్రతి పాదిత రైల్వే లైనుకు దక్కని నిధులు నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావనకు రాలేదన్నారు. జిల్లాలోని కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ ఏర్పాటుకు నిధులు కేటాయించలేదని, ధనిక కార్పొరేట్ వర్గాలకు కొమ్ము కాసేదిగా ఉంది ఉపాధి రంగాలను విస్మరించడం, వ్యవసాయ రంగం పట్ల ఉదాసీన వైఖరి అవలంబించారన్నారు. వ్యవసాయ అభివృద్ధికి తగిన కేటాయింపులు జరపలేదన్నారు. పేదవాళ్లను మరింత పేదలుగా– సంపన్నులను మరింత సంపన్నులుగా చేసే బడ్జెట్ అని. ఉపాధి హామీకి నామమాత్రపు కేటాయింపులు చేశారని, భీమా రంగంలో నూరు శాతం ఎఫ్ డి ఐ లను ఆహ్వానించటం ప్రైవేటీకరణకు మోడీ సర్కార్ పెద్దపీట వేసిందని ఎద్దేవా చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు ఈ సభలో పాల్వంచ పట్టణ, మండల కార్యదర్శులు అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు,నాయకులు శనిగరపు శ్రీనివాస్, నిమ్మల రాంబాబు, బొమ్మెన సత్యనారాయణ, నరహరి నాగేశ్వరావు, కృష్ణ, ఆదినారాయణ, సుభద్ర, బానోత్ బాల్ సింగ్, సక్రు, బిక్షం, రవి, రామకృష్ణ .శాఖ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో విద్య, ఉపాధి, వైద్య రంగాలకు నిల్

**కార్పొరేట్ లకు అనుకూలంగా కేంద్రం బడ్జెట్**

**ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి షేక్ చాంద్ పాషా**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లొ విద్యా,ఉపాధి,వైద్య,యువజన వ్యతిరేక బడ్జెట్ అని ఏఐవైఎఫ్ జూలూరుపాడు మండల కార్యదర్శి షేక్ చాంద్ పాషా అన్నారు. సామాన్య ప్రజలకు అవసరమైన బడ్జెట్ ను కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించలేదని, విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి కల్పన రంగంలో నిర్మల సీతారామన్ ప్రతిపాదనలన్నీ డొల్లతనంగా ఉన్నాయన్నారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వ దేశ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్యారంగాన్ని విస్మరించిందని, రాష్ట్ర విభజన సమయంలోని హామీలను నెరవేర్చకపోగా, మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తూ ట్రిపుల్ ఐటీ,ఐఐటి సైనిక స్కూల్ లాంటి సదుపాయాలను కల్పించకుండా విద్యార్థులను అంధకారంలోకి నెట్టివేసి కుట్ర చేస్తుందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు శక్తులకు అనుకూలంగా బడ్జెట్ రూపొందించారని, విద్యా వ్యవస్థలో కాషాయకరణను చొప్పించే ప్రయత్నం సాగిస్తున్నారని ఆరోపించారు. బడ్జెట్ పై యువత ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, వారికి తీవ్ర నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేసారు.

# బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం వెన్నుపోటు



**గుండాల, సూర్య (మేజర్‌న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధారా అశోక్ ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించినా కూడా ఏ ఒక్క ఎంపీ కూడా బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై నోరు మెదపకపోవడం శోచనీయమని అన్నారు. అనేకమార్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ ఇవ్వాలని ప్రధానమంత్రి మోడీకి, ఇతర కేంద్ర మంత్రులకు విన్నపాలు చేసిన పట్టించుకోకుండా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో తగిన ప్రాధాన్యత కల్పించకపోవడం కక్షపూరిత చర్యగా భావించవలసి వస్తుందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ లో అత్యధిక టాక్స్ కట్టే రాష్ట్రాల్లో తెలంగాణ టాప్ 10లో ఉంటుంది కాని రాష్ట్రానికి మాత్రం ఎలాంటి ప్రత్యేక ప్యాకేజీ లు కాని నిధులు కాని ఎందుకు కేటాయించారన్నారు. ఆర్థిక వ్యవస్థ బాలేకున్నా, కేంద్రం ఎలాంటి నిధులు కేటాయించక పోయిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో క్యాబినెట్ మంత్రుల సహాయ సహకారాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఒకదాని తర్వాత ఒకటిగా ప్రతీ పథకాన్ని తెలంగాణ ప్రజలకు చేరవేస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఇట్టి విషయాన్నీ గమనించి రాబోయే స్థానిక ఎలక్షన్స్ లో ఇలాంటి ప్రభుత్వానికి సరైన సమాధానం చెప్పాలని కోరారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాదిగ జేఏసి, బిసిసంఘం నాయకులు




**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలోని కూలి లైన్‌లో యస్.సి.వర్గీకరణ,బి.సి. కులగనణ పై అనుకూల కీలక ప్రకటన చేసిన, ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మాదిగ జే.ఏ.సి., బి.సి.సంఘం నాయకులు ఆదివారం పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు మాట్లాడుతూ యస్.సి.వర్గీకరణ ఈ 2024 కులగనణ ఆధారంగా బి.సి.లతో పాటు,మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రిని, తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రి వర్గాన్ని కోరినట్లు తెలిపారు. మాదిగలు డా.బి.ఆర్.అంబేద్కర్ వారదసులని, భారత రాజ్యంగాన్ని చెతపట్టుకొని,ఉన్నత చదువులు చదివి,సమానికి ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ జే.ఏ.సి.విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు నరాల రాజేష్, బి.సి.సంఘం జిల్లా నాయకులు సామంతుల నాగేశ్వరరావు, మహేష్,అభీబ్,కిరణ్,సాయి కుమార్, జే.ఏ.సి.నాయకులు కుమార్, శ్రీను, లహరి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేరణ మరియు భవిష్యత్తు మార్గదర్శక" తరగతులు



**వెంసూర్/ సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ఆదివారం నాడు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, సత్తుపల్లి డివిజన్ పరిధిలో, వసతి గృహాలలో ఉంటూ పదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఎస్ సీ బాలుర వసతి గృహం వేంసూర్ లో "ప్రేరణ మరియు భవిష్యత్తు మార్గదర్శక తరగతులను" నిర్వహించటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారా యణ హాజరయ్యారు విద్యార్థులకు సందేశం ఇచ్చారు ముందుగా ఎ ఎస్ సీ డి ఓ సత్తుపల్లి పి. లక్ష్మీనారాయణ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అలంకరించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలలో అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని, పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని, మీకు, మీ తల్లిదండ్రులకు, వసతి గృహ సంక్షేమ అధికారులకు మరియు డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకురావాలని, పబ్లిక్ పరీక్షల్లో 10 గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థులకు డిపార్ట్మెంట్ పరంగా ఆర్థిక సహకారం అందిస్తామని, కార్పొరేట్ కళాశాల అడ్మిషన్లు ప్రాధాన్యత ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. సత్తుపల్లి డివిజన్లోని పదవ తరగతి చదువుతున్న కారేపల్లి , కామేపల్లి, ఏన్కూరు, తల్లాడ, కల్లూరు, పెనపల్లి, సత్తుపల్లి, వేంసూరు మండల విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 165 మంది ఈ యొక్క కార్యక్రమానికి హాజరయ్యారు, ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆరు తరగతులు నిర్వహించటం జరిగింది అవి.హిందీ సబ్జెక్ట్, గణితం షేక్ , జీవశాస్త్రం , ఆంగ్లం , భౌతిక శాస్త్రం , సైకాలజీ బోధించారు. ఈ యొక్క కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ సంక్షేమ అధికారి ఎండి.శ్రీ పీ లక్ష్మీనారాయణ, వసతి గృహ సంక్షేమ అధికారులు , సి హెచ్ కృష్ణ, బి వెంకటేశ్వర్ రావు, జి వేణు, పి కృష్ణ, కే సుశీల, ఎస్ కే దర్గాబి, విష్ణువర్ధన్, మరియు నాలుగో తరగతి సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ఆదివారం ముదిగొండ సెంటర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ముదిగొండ సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ కార్మికులకు పేద ప్రజలకు ఈ బడ్జెట్ తీవ్ర వ్యతిరేకంగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగానూ ఎన్నికల మాయాజాలంగా బడ్జెట్ ఉంది తప్ప దేశాన్ని ముందుకు నడిపించే ప్రణాళిక లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, మాజీ వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, మండల నాయకులు వేల్పుల భద్రయ్య, మందరపు వెంకన్న , మెట్టెల సతీష్, కాంచని లింగయ్య,బుర్ర ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం - మాజీ ఎంపీ నామ

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి మండలం మరియు టౌన్ బీఆర్ఎస్ నాయకులను ఎటువంటి కారణం లేకుండా పోలీసులు నిర్బంధించడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్సభా పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో ఖండిం చారు. ఆదివారం ఉదయం నుండి అనేకమంది నాయకులను హఠాత్తు గా పోలీసులు అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించే నేతలను అకారణంగా అరెస్టు చేయడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడం తగదన్నారు. ఇదే ధోరణి కొనసాగితే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని, నిర్బంధంలో ఉన్న నేతలను వెంటనే విడుదల చేయాలని మాజీ ఎంపీ నామ డిమాండ్ చేశారు.

# 15 ఏళ్లలో ఏ పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యలు చేయలేదు

-కాంగ్రెస్ నాయకులవి డ్రామా రాజకీయాలు, -మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

-శాంతియుతంగా ఉన్న సత్తుపల్లి ప్రాంతంలో గొడవలు సృష్టిస్తున్నారు.

-గంగారం పేకాట కేసులో అరెస్టయిన నాయకులు ఏ పార్టీకి చెందినవారు.



**వేంసూరు/ సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

కాంగ్రెస్ నాయకులే చర్చలకు రమ్మని సవాళ్లు విసిరి బిఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్టులు చేయించి తిరిగి బీఆర్ఎస్ నాయకులను ఎందుకు అరెస్టు చేశారని పోలీసులనే ప్రశ్నిస్తూ రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఫైర్ అయ్యారు. ఆదివారం తెల్లవారుజామున సత్తుపల్లి బీఆర్ఎస్ నాయకులను ఇళ్లకు వెళ్లి అక్రమంగా అరెస్టులు చేసి వేంసూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. సండ్ర వెంకట వీరయ్య వేంసూర్ పోలీస్ స్టేషన్లో అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను పరామర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ శాంతియుతంగా ఉన్న సత్తుపల్లి నియోజకవర్గం లో గొడవలకు తెర లేపుతున్నారని విమర్శించారు. 15 ఏళ్ల కాలంలో ఒక శాసన సభ్యుడిగా ఏ రోజు కూడా రెచ్చగొట్టే పద్ధతిలో, ఒకళ్ళ మీద వ్యక్తిగతంగా దురుసుగా ఉండే పద్ధతులు ఏనాడూ చేయలేదని ఇప్పుడు కూడా చేయట్లేదని అది మా సంస్కృతి కాదని సండ్ర అన్నారు. ఇవాళ కాంగ్రెస్ నాయకులు విగ్రహాల వద్ద సవాల్ గ్రహాల వద్ద కాదు ప్రజలకు తెలుసు సత్తుపల్లి లో ఏం జరుగుతుందో. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం సంవత్సరం పాటు వారి పరిపాలన పై సమన్వయం పాటించనం. కాంగ్రెస్ నాయకులే మాపై ప్రతి విమర్శలు చేస్తున్నారు. సాక్షాత్తు క్యాబినెట్ మంత్రి అయిన తుమ్మల నాగేశ్వరరావు అధికారిక సభలో సత్తుపల్లి నియోజకవర్గ కల్చర్ ఇది కాదని ఇలా చేస్తే చెడ్డపేరు వస్తుందని, ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చిన మాట జగమెరిగిన సత్యం. గంగారంలో కోడిపందాలు నిర్వహిస్తూ అరెస్ట్ అయిన నాయకు లు ఎవరో, హైదరాబాదులో గంజాయి కేసులో పట్టుబడింది ఏ నాయ కుడు కొడుకు ప్రజలందరికీ తెలుసు. మేము ప్రజల పక్షాన ఉండి ప్రశ్ని ంచే పార్టీగా ముందుకు వెళుతున్నాం. అక్రమ అరెస్టులు చేసి మిస్ ఫైర్ అయిందని తెలిసి వాళ్ళని ఎందుకు అరెస్టు చేశారు అంటూ పోలీసులనే ప్రశ్నిస్తున్నారు అంటే కాంగ్రెస్ నాయకులు ఏ మేరకు డ్రామాలాడు తున్నారు ఇట్టే అర్థమవుతుందన్నారు. ఈ ప్రాంతం శాంతియుతంగా రాజకీయాల



జరిగే ప్రాంతమని, తప్పనిసరిగా మేము ప్రజాస్వామ్య పద్ధతిలోని ఆ విమర్శలు ఉంటాయి తప్ప ఏమీ లేకుండా నిరాధారమైన ఆరోపణలు చేయమన్నారు. ప్రజలకు తెలుసు మేము ఏం చెప్తున్నాము ఏం చేస్తున్నామని నిజం చెబితే నమ్ముతారు అబద్ధం చెప్తే శిక్షిస్తారని, ఈ రాష్ట్రంలో పరిపాలన సక్రమంగా జరుగుతుందా అని, ఆరు హామీలు నెరవేర్చరా, 42 హామీలు ఏమైనాయి. ఈ మధ్యకాలంలో పెట్టింది గ్రామ సభల్లో ప్రజలే తిరుగుబాటు చేస్తున్నారంటే వారి పరిపాలన ఏ మేరకు సక్రమంగా జరుగుతుందో అర్థమవుతుందన్నారు. మండలానికి గ్రామాన్ని తీసుకొని పథకాల అందిస్తున్నామంటూ మా అబ్బాయి పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారని ఉదాహరణకు తల్లాడ మండలం కొడవటం మెట్ల గ్రామంలో 200 మంది ఉపాధి హామీ కూలీలు ఉంటే 60 మందికి పథకాన్ని అందించాలని అన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి కోసమే పోరాడుతామన్నారు. కొందరు కాంగ్రెస్ నాయకులు రాష్ట్రములో ఈ ప్రాంతంలో ఏం జరుగుతుందో అని నన్నే అడుగుతున్నారంటే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుంది అన్నారు. సత్తుపల్లిలో గేట్లు తెరిస్తే ఒకళ్ళు కూడా బీఆర్ఎస్ పార్టీలో ఉండరని అంటున్నారని గేట్లు తెరిచి తీసుకు వెళ్ళొచ్చని మిగిలిన వారితోనే ప్రజలతో మమేకమై పార్టీ ప్రజల కోసం పోరాటాలు చేస్తామన్నారు. తప్పనిసరిగా ప్రజల పక్షాన నిలుస్తూ రానున్న రోజుల్లో కేసీఆర్ పిలుపుమేరకు ప్రజల కోసం ముందుకెళ్తామని, ఇప్పటికైనా ఈ సంస్కృతిని మానుకొని శాంతియుతంగా రాజకీయాలపై దృష్టి సారించి అభివృద్ధిపై ముందుకు వెళ్లాలని సూచించారు.

# సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**

సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను ఖమ్మం బస్టాండ్ సెంటర్ లో దగ్ధం చేయటం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ని ప్రవేశపెట్టింది ఈ బడ్జెట్లో వ్యవసాయ రంగాన్ని, ఉపాధి హామీ పథకాన్ని నీరుగారిచే విధంగా తక్కువ బడ్జెట్ ని కేటాయించడం జరిగిందన్నారు అలాగే వ్యవసారంగాన్ని కూడా సరైన బడ్జెట్ కేటాయించలేదని,కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులు వ్యవసాయ కూలీలు, కార్మికులు, అసంఘటిత కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని లేని పక్షంలో అందరిని సమీకరించి ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాస్ జొన్నలగడ్డ సునీత బంధం శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు గుగులోతు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాక్ డస్ట్ వాహనాలను అడ్డుకున్న గ్రామస్తులు

**- కనీస ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ - స్థానిక యువత**

**- డస్ట్ తో ఇబ్బందులకు గురవుతున్నామన్న స్థానికులు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



రాక్ డస్ట్ తోలకాలను చేస్తున్న టిప్పర్ లారీలను స్థానిక సీతారామపురం గ్రామ స్తులు అడ్డుకున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే బ్రిడ్జి నిర్మాణ పనులకు వందల లారీలతో 60 వేల టన్నుల రాక్ డస్ట్ ని దిగుమతికి అనుమతులు తీసుకున్నారు. భారీ వాహనాలు డస్ట్ తో ప్రయాణించి రోడ్డు ప్రక్కన ఖాళీ ప్రదేశంలో డంప్ చేస్తున్న సమయంలో దుమ్ము ధూళి తమ ఇళ్లలోకి, పొలాలపై డస్ట్ పేరుకు పోయి ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రాక్ టెస్ట్ పీల్చడం ద్వారా శ్వాసకోశ వ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని స్థానిక సీతారామపురం గ్రామస్తులు లారీ టిప్పర్లను అడ్డుకొని నిరసన చేపట్టారు. సదరు గ్రీన్ ఫీల్డ్ హైవే కాంట్రాక్టర్ కనీస ప్రమాణాలు పాటించడం లేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. డస్ట్తో వస్తున్న లారీల రాకపోకలతో ముత్తగూడెం వియ్యం బంజర్ మధ్యలో ప్రయాణించే వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు కళ్ళలో డస్ట్ పడి నాన్న ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే సిబ్బంది వాటరింగ్ చేస్తూ నివారణ చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో స్థానికులు నిరసనను విరమించారు.

# ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ కార్యవర్గ సమావేశం






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఈ రోజు ఖమ్మం జిల్లా TNGOs యూనియన్ కార్యాలయం లో జిల్లా కార్యవర్గ సమావేశం టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంలో త్వరలోనే డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని, ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ ఉండటం వలన వచ్చే నెలలో జిల్లా కౌన్సిల్ మీటింగ్ నిర్వహించాలని, మహిళా కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. టీఎన్జీఓ కార్యవర్గ సమావేశం అనంతరం ఈ మధ్య ఖమ్మం నగర అధ్యక్షుడిగా పనిచేస్తున్న చంద్రకాని రమణ యాదవ్ పదవీ విరమణ చెందిన సందర్భం గా సన్మాన కార్యక్రమం నిర్వహించి రమణా యాదవ్ని జిల్లా కార్యవర్గం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి టి.జె.ఏ.సి సెక్రెటరీ జనరల్ , టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు గారు పాల్గొని రమణ యాదవ్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కమిటీ అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులు ఎర్రా రమేష్, బానోత్ శ్రీధర్ సింగ్, సగ్గుర్తి ప్రకాష్ రావు బదావత్ కరణ్ సింగ్, ఎస్. లలిత కుమారి, సహాయ కార్యదర్శిలు తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, యాకూబ్ పాషా, ఏలూరి హరికృష్ణ, శీలం రాధికా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమల్ల శ్రీనివాసరావు ఆఫీస్ సెక్రటరీ టి.రవీంద్రబాబు, స్పోర్ట్స్ సెక్రటరీ సాయి కృష్ణ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి,అస్లాం ఎన్.విజయ, డి.నాగరాజు, ఇ. రవిచంద్ర, Sk. రహీమ్ ఖాన్, వాసాల శ్రీను బి, నాగలక్ష్మి ఖమ్మం జిల్లా నాయకులు గంగవరపు బాలకృష్ణ, జడ్, ఎస్.జైపాల్ విజయ్ కుమార్ టిజిఓ ఖమ్మం జిల్లా కార్యదర్శి వేలాద్రి, వేల్పుల శ్రీనివాస్ ,శేషు కుమార్ ఖమ్మం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రమణ యాదవ్, ఆంజనేయులు వైరా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, అనంతరాములు, కల్లూరు అధ్యక్ష కార్యదర్శులు వజయ్ పెద్ద పుల్లయ్య, సత్తుపల్లి అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ చైతన్య రఘునాథపాలెం అధ్యక్ష కార్యదర్శులు వీరన్న శ్రీనివాసరావు మధిర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస రావు రజనీకాంత్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు సైదులు లింగమూర్తి నేలకొండపల్లి అధ్యక్ష కార్యదర్శులు అవినాష్ రవి ,కుమార్,నరేష్ ,రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

# మన రాష్ట్రానికి ఏం ఇచ్చింది బీజేపీ..

**-బీజేపీ నేతలది మేకపోతు గాంభీర్యం..**

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య ..**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే బీహార్ మాత్రమేనోయ్ అన్నట్లుగా ఉంది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్.. ఇంత లూస్..లాస్ బడ్జెట్ ఎప్పుడు చూడ లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య దుయ్యబట్టారు.. దేశంలోనే జీఎస్టీ లో ప్రథమ, జీడీపీలో 17స్థానంలో ఉన్న తెలంగాణకు బడ్జెట్ లో స్థానం ఎంత కేటాయించారో బీజేపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు.. ఏం ఇచ్చారు తెలంగాణ రాష్ట్రానికి.. గుండు సున్నా తప్పా.. ఇది తెలంగాణ బీజేపీ నేతల వైఫల్యం కదా..? అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రం పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తు దన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ఆలోచన చేయడం లేదన్నారు. బీహార్, ఢిల్లీకి తప్ప ఎవరిని పట్టించుకోలేదన్నారు. ఇది కుర్చీ కాపాడుకోవడం కోసం, ఎన్నికల కోసం పెట్టిన బడ్జెట్ లాగా ఉందన్నా రు. వివక్ష లేకుండా తమ రాష్ట్రానికి రావల్సిన నిధులు కేటాయించాల న్నారు..కేంద్ర బడ్జెట్లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించినట్టు కనిపిస్తోందన్నారు. మొదటి నుండే ప్రధాని తెలంగాణ పట్ల వ్యతిరేకత చూపిస్తున్నారని ఆరోపించారు.. పునర్విభజన చట్టంలో ఉన్న తెలంగా ణ రాష్ట్రాన్ని మాత్రం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.. తెలంగా ణకు నిధులు కేటాయింపులో పూర్తిగా విఫలం అయినందుకు కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ సమాధానం చెప్పాలి. రాష్ట్రానికి నిధులు తేనప్పుడు 8మంది బీజేపీ ఎంపీలు ఎందుకు ఉన్నట్లు అని ప్రశ్నించారు. నిధులు రావడం లేదు, మాట్లాడండి అని బీజేపీ నేతలు అడగండి అంటే.. మేకపోతు గాంభీర్యం ప్రదర్శి ంచడం సిగ్గుచేటు అన్నారు. బీజేపీ నేతలు మాట్లా డితే మీ పథకాలకు ఇందిరమ్మ పేరు పెడుతు న్నారు..అందుకే నిధులు ఇవ్వమని కేంద్ర మంత్రులు అనడం సమాజానికే సిగ్గుచేటు అని దుయ్యబట్టారు.

గతంలో ఎప్పుడైనా ఇలాంటి పరిస్థితి ఉందా..? మీకు బానీసలుగా ఉంటే పథకాలు ఇస్తా రా..? కాంగ్రెస్ హాయంలో బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఇలాగే చేసిందా..? ఇందిరమ్మ పరిపాలన.. 50ఏళ్ళ పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ఇప్పటి బీజేపీ ప్రభుత్వంలా బడ్జెట్ కేటాయిస్తే బీజేపీ దేశంలో ఉండేదా.? కాంగ్రెస్ ప్రభుత్వానికి, బీజేపీ ప్రభుత్వానికి ఇదే తేడా అని తెలిపారు. ఇలాగే బీజేపీ వ్యవహరిస్తే కచ్చితంగా ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం..

# పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన డిప్యూటీ సీఎం భట్టి

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



బోనకల్ సమీపంలోని ఎన్ఎస్పి కెనాల్ వద్ద శుక్రవారం జరిగిన ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో ఆంధ్రప్రభ పాత్రికేయుడు యార్లగడ్డ శ్రీనివాసరావు మాతృమూర్తి యార్లగడ్డ వరమ్మ ఆకస్మికంగా మృతి చెందడంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం బోనకల్లు లోని స్వగ్రహం నకు వచ్చి శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శిం చారు. ముందుగా మృతురాలు యార్లగడ్డ వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన ప్రమాదం జరిగిన తీరును, క్షతగాత్రుల వివరాలను వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టీపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటీ రామ కోటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ భూక్య సైదా నాయక్, మాజీ జెడ్పిటిసి సుధీర్ బాబు, మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, కాంగ్రెస్ నాయకులు యార్లగడ్డ కృష్ణయ్య, అంతోటీ వెంకటేశ్వర్లు, శివాలయం చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు, నాగరాజు, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాద సమస్యలు పరిష్కరిస్తా

**-త్వరలో న్యాయవాద రక్షణ చట్టం, -అతి త్వరలోనే నూతన లీగల్ సెల్ కమిటీ నియామకం, -తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



న్యాయవాద సమస్యలు పరిష్కరిస్తామని తెలంగాణ ప్రదేశ్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అన్నారు.ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాద సమస్యలే ప్రధాన ఎజెండాగా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కృషి చేస్తుందని , ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న న్యాయవాదుల చిరకాల ఆకాంక్ష న్యాయవాద రక్షణ చట్టం త్వరలో ఆమోదం పొందుతుందని, ప్రభుత్వం ద్వారా నియామకం కానున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, వివిధ పోస్టులను స్థానిక మంత్రుల సహకారంతో త్వరలోనే భర్తీ చేస్తామని, న్యాయవాదులకు ప్రస్తుతం ఉన్న హెల్త్ ఇన్సూరెన్స్ రెండు లక్షల నుండి 5 లక్షల వరకు పెంచేందుకు కృషి చేస్తానని, ప్రస్తుతం తెలంగాణ బార్ కౌన్సిల్ ఇస్తున్న డెత్ బెన్ఫిట్ నాలుగు లక్షల నుండి 10 లక్షలకు పెంచేందుకు కృషి చేస్తామని, 41 సి ఆర్ పి సి సవరణలు తీసుకువచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని, అర్హులైన న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని, యువ న్యాయవాదులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు.గత ఆరు నెలల క్రితమే ఖమ్మం జిల్లాలో ఉన్న కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీ రద్దయిందని, త్వరలోనే భారీ ఎత్తున న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేసి కొత్త కమిటీని ప్రకటిస్తామన్నారు. న్యాయవాద సమస్యలే ప్రధాన ఎజెండాగా పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ పాత్రికేయ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, రావూరి నరసింహారావు , సీనియర్ న్యాయవాది బత్తుల బసవ పున్నయ్య, మాజీ బార్ అసోసియేషన్ సెక్రెటరీ మన్నెపల్లి బసవయ్య, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కండే వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఇజ్జగాని శ్రీనివాసరావు, లైబ్రరీ కార్యదర్శి గోపి , సీనియర్ న్యాయవాది గోవిందరావు, ఆవుల అనురాధ, వెంకట్ నారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డోన్వాత్ వెంకీయ నాయక్, మోజెస్ క్రిస్టఫర్, పంబ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# చిరునోముల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరు

**– హర్షం వ్యక్తం చేసిన బోనకల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ తోట..**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మండల పరిధిలోని చిరునోముల గ్రామానికి ఎస్సీ సబ్ ప్లాన్ కింద సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. కోటీ నిధులు మంజూరు చేయడం పట్ల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మతోట జనప్రియ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని మధిర నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని అన్నారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామాలు సిసి రోడ్ల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో నిధులు విడుదల చేయడం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న 1998–99 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఆదివారం పాఠశాలలో కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు, ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సభా వేదికకు అప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్గీయ కావూరి సాంబశివరావు పేరు నామకరణం చేసి ఉపాధ్యాయులను సభా వేదికకు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పాదాభివందనం చేసి శాలవాతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులందరూ కలిసి భోజనం చేస్తూ అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లక్ష్యం తో ముందుకు సాగి ఆదర్శప్రాయంగా నిలవాలని, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడు ఉపాధ్యాయుల ఆనందం అవధులు ఉండమన్నారు.



విద్యార్థులందరూ, తల్లిదండ్రులు, గురువులను ఎప్పటికీ మర్చిపోవద్దని, వారిని గౌరవించాలని మీ పిల్లలకు తెలియజేయాలన్నార .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంగోత్ వెంకటేశ్వర్లు, పూర్వ ఉపాధ్యాయులు భాస్కరరావు, కోటేశ్వరరావు, సంజీవరావు, సావిత్రి, మాధవరావు, దేవయ్య, సుధాకర్ రెడ్డి వెంకటేశ్వరరావు, పూర్వ విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు





**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)–**
అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం అశ్వారావుపేట, దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ క్రమంలో సుధాపల్లి(గ్రామం)లో చెలికాని మోహన్ రావు పదవి విరమణ మహోత్సవంలో పాల్గొని వారిని శాలువాతో సత్కరించి అక్కడ ఉన్న వారందరితో ఆత్మీయంగా మాట్లా డారు.
మారప్పగూడెం(గ్రామం)లో పెనుబల్లి నాగేశ్వరరావు కుమా రుడు నరసింహారావు వివాహ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు.
చెన్నువారిగూడెం (గ్రామం) లో కట్టం ఎర్రప్ప తండ్రి కట్టం రాముడు దశ దిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. గండుగులపలి (గ్రామం)లో కూకలకుంట జగపతిరావు కోడలు కూకలకుంట సుధా రాణి దశ దిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, తుమ్మల లక్ష్మణ్ రావు, మొగిలి కృష్ణ, వాడే వీరస్వామి, బండారు సూరి నారాయణ, యలమంచి చంద్ర శేఖర్ రావు, రత్నాకర్ రావు, రెడ్డిమల్ల నాగయ్య, మాటూరి రాజ్ శేఖర్, శ్రీరాముల చక్రధర్ రావు, కోర్స వెంకటేష్, తుర్రం శ్రీను, గాంధీ, నాగేంద్ర, శ్రీను, రాజ్ శేఖర్, ఉన్నారు.

# తెలంగాణ పట్ల కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది

## –కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వరరావు



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)–**
కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం కేటాయింపుల విషయంలో తెలంగాణ పట్ల కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని సేవ రత్న అవార్డు గ్రహీత తెలంగాణ ఉద్యమ నాయకుడు దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు విమర్శించారు. బిజెపిది స్వార్థ బడ్జెట్ అని తెలంగాణ అంటే ఆ పార్టీకి ద్వేషమని దుయ్య బట్టారు. మరోవైపు బిజెపి ఎంపీలతో తెలంగాణ ఎన్డీఏ ఉంటే ఇప్పటికైనా గొంతు ఎత్తాలని ముళ్ళపూడి కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకు అంత చులకన భావ కాంగ్రెస్ ప్రభుత్వం పై కక్ష సాధింపులు మానుకోవాలి కేంద్ర తెలంగాణపై మొండి వైఖరి మానుకోవాలన్నారు.

# అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా ఘన విజయం

## –గొంగిడి త్రిష ప్రతిభ తెలంగాణకు గర్వ కారణం,

## – పర్వతనేని వరప్రసాద్



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)–**
అండర్–19 మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో టీమిండియా అద్భుతమైన విజయాన్ని సాధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. భారత్ యువ క్రికెటర్లు ప్రదర్శించిన అసాధారణ ప్రతిభ క్రీడాస్ఫూర్తి దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వాసి గొంగిడి త్రిష అద్భుతంగా రాణించిందని, ఫైనల్ మ్యాచ్ లో 3 వికెట్స్ తీయడం తో పాటు 44 పరుగులు చేసిన ఆమె ప్రదర్శన తెలంగాణకు గర్వకారణమని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, అంతర్జాతీయ స్థాయిలో భారత మహిళా క్రికెట్‌ను మరింత ఎదిగించేందుకు త్రిష వంటి యువ క్రీడాకారిణులు ప్రేరణగా నిలుస్తారని అభిప్రాయపడ్డారు. ఈ ఘన విజయం భారత క్రికెట్ అభివృద్ధిలో మైలురాయిగా నిలిచిపోతుందని మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు మరింతగా ముందుకు రావాలని కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ క్యాలండర్,డైరీ ఆవిష్కరించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్..

## –ఈ రోజు నుండి మీ చేతులో పింక్ డైరి ఉండాలి.. మాజీ మంత్రి పువ్వాడ..





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
డైరీ,క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు మాట్లాడుతూ మన చేతులో ఎప్పుడు పింక్ డైరీ ఉండాలని ప్రజల్లో తిరగాలని మన డైరీ చూస్తే బయపడాలని ప్రజా సమస్యల కొరకు పోరాడాలని అన్నారు.రేవంత్ రెడ్డి పెట్టిన ప్రజా పాలన బాగుందా,పామ్ హౌస్ పాలన బాగుందా అని పెట్టిన పోల్ సర్వే వారికే ఎదురు దెబ్బ కొట్టిందని అన్నారు.సంవత్సర రోజులుగా పథకాలు అమలు చేయకుండా కేసీఆర్ ని తిట్టడమే పనిగా బూతు పురాణంతో కాలం వెల్లదీస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ ని తిట్టని రోజు లేదు.తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా దేశంలో నిలబెట్టిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు.పరిపాలన ఏదైనా నిర్మాణాలు చేసి చూపెట్టాలి కానీ రేవంత్ పరిపాలన కూల్చివేతలతో కొనసాగుతుంది.జనవరి 26 నుండి రైతు భరోసా టకి టకి మని పడుతుంది అన్నాడు ఈ రోజు వరకు వేయలేదు.ఈ కాంగ్రెస్ పరిపాలనలో అన్ని రంగాల వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.మహిళలను,రైతులను మోసంచేసి అధికారంలోకి వచ్చి రైతు రుణమాఫీ అమలు చేయకుండా చేతులెత్తిన ప్రభుత్వం అని





మిర్చి పంటకు,పత్తి పంటకు మద్దతు ధర లేక రైతులు లబోదిబో అంటున్నారని అన్నారు.రైతు భరోసా కేసీఆర్ 10వేలు ఇస్తే మేము వస్తే 15వేలు ఇస్తామంటిరి కానీ ఎంచేసారు తరువాత 12 వేలు ఇస్తామని మాట మార్చి అవి కూడా ఇప్పటి వరకు ఇవ్వకాపాయే..కేసీఆర్ బయకొచ్చి నేను కొడితే మామూలుగా ఉండదు అంటే నీకు చక్కగా నిలబడే సత్తువ లేదని కేసీఆర్ ని రేవంత్ రెడ్డి హేళన చేస్తున్నాడు.కేసీఆర్ బయటికి వచ్చి నిలబడితే మీకు ఆకాశమంతా కనపడతాడు.నేను మంత్రిగా ఉన్నప్పుడు ఖమ్మం ఎలా ఉంది ఇప్పుడు ఖమ్మం ఎలా ఉంది ప్రజలకు కనపడుతుంది.ఒక్క సంవత్సరంలోనే ప్రజా వ్యతిరేకత తెచ్చుకున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుతూ ప్రజా సమస్యలు తీర్చాలి.కార్యకర్తలకు ఎప్పుడు అండగా కేసీఆర్,కేటీఆర్,నేను ఉంటామని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని



అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ RJC కృష్ణ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,మహిళ అధ్యక్షురాలు కొల్లు పద్మ,లీగల్ సెల్ కొత్త వెంకటేశ్వర్రావు,కార్పొరేటర్లు నాగండ్ల కోటి, పసుమర్తి రామ్మోహన్, బుడిగం శ్రీనివాస్,పల్లా రోసిలిన,దాదె అమృత, చిరుమామిళ్ల నాగేశ్వర రావు,మాజీ కౌన్సిలర్ కొప్పెర నరసింహారావు, దడాల రఘు,మండల నాయకులు,పిన్ని కోటేశ్వరరావు,కొంటెముక్కల వెంకటేశ్వర్లు,దొంతు సత్యనారాయణ, వెంకట అప్పారావు,మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

సూర్య

www.suryaa.com

సోమవారం 03 ఫిబ్రవరి 2025

# పేదల్ని ముంచే బడ్జెట్... కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్...

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్...
### -మండల కేంద్రంలో బడ్జెట్ ప్రతులు దగ్ధం...

**-కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....**

పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదరికాన్ని కాదు పేదల్ని ముంచే బడ్జెట్ లా ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్ విమర్శించారు.ఆదివారం మండల కేంద్రంలోని యడవల్లి పద్మా రెడ్డి భవనంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బడ్జెట్ గా, పేదలకు, మధ్యతరగతికి వ్యతిరేకంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్లో వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసే విధంగా ఉందని వ్యవసార ంగంపై రైతులపై ,తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని, వికసిత భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు మినహాయించి అన్ని వర్గాలను విస్మరించిందని స్పష్టం చేశారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి గత ఏడాది కేటాయించిన రూ .86 కోట్లను మాత్రమే మళ్ళీ ఈ బడ్జెట్లో చూపించారని విమర్శించారు. ఆహార భద్ర తలకు గత సంవత్సరం బడ్జెట్లో రూ .2.75 లక్షల కోట్లు కేటాయించగా, ఈ బడ్జెట్లో రూ .2.4 లక్షల కోట్లకు కుదించటం దుర్మార్గమైన చర్యగా ఆయన విమర్శించారు. యూరియా సబ్సిడీని గత బడ్జెట్లో కంటే




కుదించిందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టానికి గత బడ్జెట్లో కేటాయించిన దానికంటే ఈ సంవత్సరం ఇంకా కుదిరించిందని, ఎస్సీ ,ఎస్టీ, సబ్ ప్లాన్ కేటాయింపుల్లో, సంక్షేమ విద్యార్థుల స్కాలర్షిపులు, రియింబర్స్ మెంట్,సామాజిక పింఛన్లు, అంగన్వాడి కేంద్రాలకు, నిధులు కేటాయింపులు వంటి వాటి ఊసే లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ ప్రతులు దగ్ధం.. మండల కమిటీ సమావేశానంతరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను నిరసిస్తూ మండల కేంద్రంలో సూర్యాపేట- ఖమ్మం రహదారిపై కేంద్ర బడ్జెట్ ప్రతులను(కాఫీలు) దగ్ధం చేశారు. యడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూర రాజశేఖర్, డివిజన్ కమిటీ సభ్యులు మల్లెల సన్మంతరావు, బిక్కసాని గంగాధర్,శీలం గురుమూర్తి, మండల కమిటీ సభ్యులు, రాధాకృష్ణ,కర్ణ బాబు,గన్యానాయక్, వీరారెడ్డి, వెంగళరావు, నరసింహ, వెంకటయ్య, ఎస్క. బాబు,జవ్వాజి శ్రీను, పాల్గొన్నారు.

# నీతికి నిజాయితీకి నిలువుటద్దం సండ్ర...

### - సండ్రను విమర్శించే స్థాయి మీకు లేదు, - సండ్ర పై అసత్య ఆరోపణల తగదు
### - ప్రజల సమస్యలపై ప్రశ్నించడం తప్పా.....
### - పత్రికా సమావేశంలో మండల బిఆర్ఎస్ నాయకులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్రా వెంకట వీరయ్యను విమర్శించే స్థాయి మీకు లేదని.. స్థాయి తెలుసుకుని వాస్తవాలు మాట్లాడాలని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. మూడుసార్లు వరుసగా శాసనసభ్యులుగా నాలుగు సంవత్సరాలలో సత్తుపల్లి నియోజకవర్గాన్ని, పెనుబల్లి మండలాన్ని అభివృద్ధి చేసి చూపించి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచి ప్రజల మనిషి సండ్రా అని అన్నారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు శనివారం పత్రికా సమావేశంలో సండ్ర వెంకట వీరయ్యపై చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కోటగిరి సుధాకర్ బాబు ఇంటి వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ సండ్ర వెంకట వీరయ్య ఇటువంటి అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. నియోజకవర్గంలో, పెనుబల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి కళ్ళ ముందు కనిపిస్తున్న కాంగ్రెస్ నాయకులు కళ్ళుండి గుడ్డివారీగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నాలుగు సంవత్సరాలలో వేల కోట్ల నిధులతో సీసీ రోడ్లు, పల్లె దవాఖానాలు, నూతన ఆసుపత్రి భవనాలు, బ్రిడ్జిలు, అనేక అభివృద్ధి కార్యక్రమాలు మీకు కనబడట్లేదా... అని ప్రశ్నించారు. కరోనాకు భయపడి అందరూ ఇళ్లల్లో కూర్చుంటే ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు, కరోనా బాధితులకు వైద్య సహాయం అవసరాలు తీర్చిన సంగతి మీకు తెలియదా అని అన్నారు. నీతి నిజాయితీకి నిలువుటద్దం సండ్రా అని సండ్ర పై అవినీతి ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా ప్రజల అవసరాలపట్ల ప్రశ్నించడం తప్పా... అని 6 గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేక గ్రామ సభల్లో జరిగిన నిరసనలు ప్రజలు నిలదీతలు నిజం కాదా... అని అన్నారు. డి ట్యాక్స్ ప్రజల్లో వినిపిస్తున్న మాటని సండ్ర అన్న మాట కాదని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని ఆధారాలు ఉంటే బయటపెట్టాలని అన్నారు. మాజీ



ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఎప్పటికప్పుడు తిప్పి కొడతామని హెచ్చరించారు. సండ్రా చేసిన అభివృద్ధికి మించి అభివృద్ధి చేసి మాట్లాడాలని హితవు పలికారు. ఈ సంవత్సరకాలంలో ఎన్ని నిధులు వచ్చాయి ఎంత ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సండ్రను బీట్ చేసే దమ్ము సత్తా ఎవరికీ లేదని సవాల్ విసిరారు. పిలిస్తే పలికే సండ్ర పై వ్యక్తిగత విమర్శలు అసత్య ఆరోపణలు కాంగ్రెస్ నాయకులు మానుకోవాలని లేకుంటే స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు, వేముల నరసింహారావు, కొప్పుల గోవిందరావు, కోమటి ప్రసాద్, వంగ గిరిజాపతి, వెలివల పుల్లయ్య, వేటూకూరి వెంకట అప్పారావు, వేటికూరి సత్యనారాయణ, తన్నీరు కృష్ణ షేక్ గౌస్, చీపి కృష్ణారావు, బండి వెంకటేశ్వరరావు, పొట్లపల్లి ప్రసాద్, కోటి స్వామి, మల్లెల శ్రీనివాసరావు, బజ్జురి గోపి పాల్గొన్నారు.

# ఈనెల 4న జిల్లాస్థాయి పదవ తరగతి ప్రతిభ పరీక్షను జయప్రదం చేయండి

### - ఏఐఎస్ఎఫ్ పిలుపు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




విద్యార్థులలో ప్రతిభని, సృజనాత్మక శక్తిని వెలికి తీసే అందుకే పదవ తరగతి ప్రతిభా పరీక్షలు ఉపయోగపడతాయని ఫిబ్రవరి 4న ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ప్రతిభా పరీక్షను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ పిలుపునిచ్చారు.ఖమ్మం ఆదివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూవిద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రతిభా పరీక్షలు ఉపయోగపడతాయని, అన్నారు.ఉద్యమాలతో పాటు విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం వలన వారిలో ఉన్న సృజనాత్మకతను పరీక్షల పైన వారికున్న భయాందోళనలను తొలగించవ చ్చు అన్నారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ టాలెం ట్ టెస్ట్ ను పదవ తరగతి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పేపర్ ను రూపొందించామని ఆయన తెలిపారు. వారి సిలబస్ నుండే 100 మార్కులకు ఆల్ఫాబెట్ రూపంలో అన్ని సబ్జెక్టులు ఈ ప్రశ్న పత్రంలో ఉంటాయని విద్యార్థులకు చాలా ముఖ్యమైనటువంటి ప్రశ్నలను మాత్రమే ఈ పరీక్ష పత్రాల్లో ఇస్తామని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగి ంచుకోవాలని అయన కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఎలాంటి రుసుము లేకుండా పరీక్ష నిర్వహించబడుతుంది అన్నారు. విద్యార్థులు సంప్రది ంచాల్సిన ఫోన్ నెంబర్స్.8106146993-9666680674-93981 91241..ఈ కార్యక్రమంలో. జిల్లా సహాయ కార్యదర్శిలు శివ నాయక్, వంశీ, హరికృష్ణ రోహిత్.ప్రతాప్ గోపి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా విగ్రహా,ధ్వజస్థంభం ప్రతిష్టామహొత్సవం

### -మంత్రి పొంగులేటితో పాటు వేలాంది మంది భక్తులు హాజరు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





మండలం లోని కోనాయిగూడెం లో శ్రీ చిట్టి ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహించిన విగ్రహా ప్రతిష్ట,ధ్వజ స్థంభం ప్రతిష్టా మహొత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం ప్రతిష్టా,ధ్వజస్థంభం ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోనాయిగూడెం, ఆరెగూడెం, ఆచార్ల గూడెం గ్రామాలకు చెందిన భక్తులు, వారి బంధువులు,కుటుంబ సభ్యులు,స్నేహితులతో గ్రామం జనసంద్రంగా మారింది.వేలాది మంది భక్తుల నడుమ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు రాష్ట్ర రెవిన్యూ,గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై య్యారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరిం చారు.ఆలయ అభివృదికి విరాళం ను అందించారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ మరియు ఆలయ అర్చకులు మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

స్వామి ఆశీస్సులు అందరికీ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఇంగువ రామకృష్ణ పెద్దలు రేగూరి శ్రావణ్ కుమార్, వడ్డే జగన్ తిగుళ్ల భాస్కర్,కామినేని విజయబాబు,తోట సురేష్,పగడాల సైదులు,చంద్రు ఆనంద రెడ్డి,కస్తాల నాగరాజు,బోయినపల్లి ఏడుకొండలు, పాకనాటి కన్నారెడ్డి బిందె ముత్తయ్య, బిందే సాయి, హనుమంతు, నాగేంద్రబాబు,నాయుడు, నవీన్,చెరుకుపల్లి గణేష్, దేగటి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం

**-తుంబూరు దయాకర్ రెడ్డి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రతీ ఒక్కరూ సేవా కార్యక్రమాలు అలవర్చుకోవాలని రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని కోనాయిగూడెం లో తిగుళ్ల నర్సయ్య జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు దేవాలయంలో నిర్మించిన గదులను ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...తల్లిదండ్రుల పేరు ప్రతిష్టను నిలిపేలా కుమారులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టటం ఆదర్శనీయం అన్నారు. యువత సేవా కార్యక్రమాల వైపు పయనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు తిగుళ్ల భాస్కర్,ఆయన కుటుంబ సభ్యులు,మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ,పాకనాటి కన్నా రెడ్డి,చుండ్రు ఆనంద రెడ్డి, తోట సురేష్,బిందె ముత్తయ్య,దేవరపల్లి సైదిరెడ్డి, తోట తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్య కుటుంబాల్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన సామినేని వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన సంతాప సానుభూతిని తెలిపిన మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు మాజీ సర్పంచి సామినేని శిరీష వాసు. డీసీఎంఎస్ డైరెక్టర్ నాగు బండి శ్రీనివాసరావు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పున్నం బ్రహ్మయ్య నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదిరెడ్డి, నాయకులు వెన్నబోయిన శ్రీనివాసరావు అనగానే నరసింహారావు ఎం డి ఓ జి మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా ఘన విజయం పట్ల మాజీ ఎంపీ నామ హర్షం

**-గొంగిడి త్రిష ప్రతిభ తెలంగాణకు గర్వ కారణం - మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో టీమిండియా అద్భుతమైన విజయాన్ని సాధించడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. భారత్ యువ క్రికెటర్లు ప్రదర్శించిన అసాధారణ ప్రతిభ, క్రీడాస్ఫూర్తి దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాచలం వాసి గొంగిడి త్రిష అద్భుతంగా రాణించిందని, ఫైనల్ మ్యాచ్ లో 3 వికెట్స్ తీయడం తో పాటు 44 పరుగులు చేసిన ఆమె ప్రదర్శన మన తెలంగాణకు గర్వకారణమని నామ నాగేశ్వరరావు ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, అంతర్జాతీయ స్థాయిలో భారత మహిళా క్రికెట్‌ను మరింత ఎదిగించేందుకు త్రిష వంటి యువ క్రీడాకారిణులు ప్రేరణగా నిలుస్తారని అభిప్రాయపడ్డారు. భారత యువ మహిళా జట్టు వరుసగా రెండోసారి అండర్-19 వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకోవడం యువ క్రీడాకారిణుల అంకితభావం, కోచింగ్ స్టాఫ్ కృషి, బీసీసీఐ సహాయ సహకారాలు ప్రశంసనీయమని నామ పేర్కొన్నారు. ఈ ఘన విజయం భారత క్రికెట్ అభివృద్ధిలో మైలురాయిగా నిలిచిపోతుందని, మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు మరింతగా ముందుకు రావాలని సూచించారు. యువ క్రీడాకారిణులకు మెరుగైన వనరులు, శిక్షణ అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు.




## ఈనెల 6న జరిగే పాలేరు నియోజకవర్గ యాదవుల విస్తృత స్థాయి సమావేశం ను జయప్రదం చేయండి

**కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 6 వ తారీఖున ఎస్ ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్, కూసుమంచిలో పాలేరు నియోజకవర్గం స్థాయి యాదవులు, గొర్రెల పెంపకం దారుల సమావేశం జరుగుతుందని, యాదవుల,గొర్రెల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కొరకు జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. ఈరోజు ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరిలో పాలేరు నియోజకవర్గ స్థాయి యాదవుల విస్తృత స్థాయి సమావేశము కొరకు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మాట్లాడుతూ ఏ పార్టీ అయినా అధికారంలోకి రాకముందు యాదవులకు అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుంటున్నారే తప్ప యాదవులకు ఎప్పుడు న్యాయం చేయలేదని, యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకం ను అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి, చివరికి మోసం చేస్తున్నారని మనం వాటిని భరించటం మనకు అలవాటైందని ముఖ్యంగా యాదవులు ఐక్యంగా నిలబడి సమస్యలకు పోరాటం చేయకపోవడం కూడా ఇందుకు ప్రధాన కారణం అని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో యాదవులకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గొర్రెల పెంపకం దారులకు న్యాయం చేయాలని, చేయని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఐక్యంగా సమస్యలపై యుద్ధాన్ని చేస్తామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొరిమేకల నాగేశ్వరరావు, సోమనబోయిన లింగయ్య మారుతీ ఎట్టయ్య, పొదిలా సతీష్,గోనె వెంకటనారాయణ గజ్జి సూర్య నారాయణ, మెండెం వెంకటేశు గొల్లన వీరభద్రం, నాగన బోయిన నాగరాజు, మాలెపు కృష్ణయ్య, బుర్ర రాధాకృష్ణ, కాశయ్య బొల్లినేని నాగేశ్వరరావు, బట్టు మధు, మాగంటి చందర్ రావు, మాగంటి కేశవరావు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రామదాసు ను ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టుకునేలా మందిరం ను అభివృద్ధి చేస్తా

**-రూ.2.65 కోట్లతో మందిరం అభివృద్ధి నిధులు మంజూరుకు కృషి**

**-రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



భక్త రామదాసు మందిర ం ను ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టకునేలా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రామదాసు ధ్యాన మందిరంలో జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం పాల్గొన్నారు. తొలుత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆవరణలోని కాంస్య విగ్రహాంకు పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా ఆడిటోరియంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు... భక్తరామదాసు రాముల వారి కోసం అనేక కష్టాలు పడి భద్రాచలంలో రామాలయం ను నిర్మించారని అన్నారు. అలాంటి భక్త రామదాసు మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టం అన్నారు.ప్రతీ సంవత్సరం రామదాసు జన్మస్థలం నేలకొండపల్లిలోని జయంతి ఉత్సవాలను నిర్వాహకులు అత్యంత ఘనంగా జరుపుకున్నారని అన్నారు. అతి త్వరలోనే ప్రభుత్వం తరుపున 2.65 కోట్ల నిధులను మంజూరు చేయించి ధ్యాన మందిరం అభివృద్ధికి కావలసిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు, మాజీ ఎంపీపీ వచ్చా రమ్య స్థానిక పెద్దలు శాఖమూరి రమేష్,నెల్లూరి భద్రయ్య,బొడ్డు బొంద య్య, మాజీ సర్పంచ్లు మామిడి వెంకన్న వంగవీటి నాగేశ్వరరావు,రాయపూడి నవీన్,నాయకులు జెర్రిపోతుల అంజని, బచ్చలకూరి నాగరాజు ,శంకర్,గుండా బ్రహ్మం,మామిడి సుభద్ర,కైలాస వెంకటేశ్వర్లు, కడియాల నరేష్,జెర్రిపోతుల సత్యనారాయణ,మోర్ర మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం- మాజీ ఎంపీ నామ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



సత్తుపల్లి మండలం టౌన్ బీఆర్ఎస్ నాయకులను ఎటువంటి కారణం లేకుండా పోలీసులు నిర్బంధించడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో ఖండించారు. ఆదివారం ఉదయం నుండి అనేకమంది నాయకులను హఠాత్తుగా పోలీసులు అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించే నేతలను అకారణంగా అరెస్టు చేయడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడం తగదన్నారు. ఇదే ధోరణి కొనసాగితే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని, నిర్బంధంలో ఉన్న నేతలను వెంటనే విడుదల చేయాలని మాజీ ఎంపీ నామ డిమాండ్ చేశారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**–ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ద్రోహం.**

**–సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన.**

**–మోడీ దిష్టిబొమ్మ దగ్ధం, జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య.**





**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:–**
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో శనివారం ప్రవేశపెట్టిన 2025–26 సంవత్సరాలకి సంబంధించిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు.మండల కేంద్రమైన ఎర్రుపాలెం రింగ్ సెంటర్ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన తెలిపి బడ్జెట్ పత్రాలను మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమం సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ సామాన్య ప్రజలకు మాయ మాటలు చెప్పి పారి శ్రామికవేత్తలకు మోడీ ప్రభుత్వం దోచి పెట్టే విధంగా తాజా బడ్జెట్ ప్రవేశపెట్టిందని విమర్శించారు. పేద ప్రజలకు కర్షక కార్మికులకు యువత మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని చెప్పినవి బూటక మాటలని రుజువైనట్లు తెలిపారు. ప్రయాగ్ రాజ్ లోని కుంభమేళా తొక్కిసలాట మృతుల ఘటనపై పార్లమెంటు చర్చించలేదని సభలో చర్చించాలని సభ్యులు ఆందోళన చేశారని గుర్తు చేశారు. ఈ బడ్జెట్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఒరిగిందేమీ లేదని ఏ ఒక్క కొత్త ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ద్రోహం చేశారని విమర్శించారు.త్వరలో జరగనున్న ఢిల్లీ బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని దొడ్డి దారిలో గెలుపొందేందుకు రాజకీయంగా లబ్ది పొందే విధంగా రూపొందించిన బడ్జెట్ తప్ప దేశానికి దోహదపడే బడ్జెట్ కాదని విమర్శించారు. ప్రజలకు ముఖ్యమైన విద్యా వైద్య రంగాలలో ఉద్యోగ కల్పనకు కావలసిన నిధులను కేటాయించలేదని ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యపరిచే విధంగా రూపకల్పన చేసిన బడ్జెట్ అన్నారు. నిత్యవసర సరుకులు పెట్రోలు డీజిల్ తదితర వాటికి ధరలు పెంచి పేద ప్రజలపై తీవ్రభారాలను మోపారని అన్నారు.ఈ బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా మార్చారని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సగుర్తి సంజీవరావు,నాగులవంచ వెంకటరామయ్య, దూదిగం బసవయ్య, కూడేలి నాగేశ్వరరావు,నామాల మోక్షనదం,తాళ్లూరి వెంకట నారాయణ, వేల్పుల స్వామి, కోటి సుబ్బారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మీది సండ్రను విమర్శించే స్థాయా

## మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 2 :**
పట్టణంలో జరిగిన బి ఆర్ ఎస్ మండల పార్టీ అత్యవసర విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బి అర్ ఎస్ మండల సీనియర్ నాయకులు డా లక్కినేని రఘు, ఏ యం సీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరావు, మాజీ జెడ్పీటీసీ మేకల కృష్ణ, మండల కో ఆప్షన్ షేక్ కమ్లి మాజీ గ్రామ సర్పంచ్ లు రావి సూర్యనారాయణ, నందిగం ప్రసాద్ లు మాట్లాడుతూ మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లి లో జరిగిన ఒక సభలో డి ట్యాక్స్ మీద మాట్లాడారని దానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు తనకు తాను అన్వయించుకొని ఏదో ఇబ్బంది కలిగిందని రాద్ధాంతం చేయటం తగదని వారు విమర్శించారు అయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సండ్ర ను విమర్శించే స్థాయ అంటూ గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకొన్నట్టుందని, నియోజవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ వారి తో ఇస్టా రితిన పత్రికా సమావేశాలు పెట్టించి, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అయిన సండ్ర ని విమర్శించటం సిగ్గుచేటని, దీన్ని బట్టే అర్థమవుతుందని వారికి ఎంత అవగాహన ఉందోనని ఎద్దేవా చేశారు. గెలిచినా మొదటి నెలలోనే ఎప్పుడూ లేని విధంగా సత్తుపల్లి నియోజకవర్గంలో కోడి పందాలు నిర్వహించటానికి సన్నహాలు చేశారని, అది తెలుసుకొని జిల్లా మంత్రి ఒకరు చివాట్లు పెట్టిన సంగతి ప్రజలు మరిచిపోలేదని అన్నారు. అదేవిధంగా నిన్న సత్తుపల్లి లో జరిగిన మీడియా సమావేశంలో అంబేద్కర్ సెంటర్ కొచ్చి నిరూపించమని సవాళ్ళు చేసి, తెల్లారే సరికి బిఆర్ఎస్ పార్టీ నాయకులును దౌర్జన్యంగా పోలీసులతో అక్రమంగా అరెస్టులు చేసి, నియోజకవర్గ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేయడం తగదని, మీరు రాయలసీమ సంస్కృతిని సత్తుపల్లి నియోజకవర్గంలోకి చూపించడం తగదని విమర్శించారు, అదే విధంగా మీపై ఇటీవల ఒక పత్రికలో వచ్చిన వార్త ను రాసిన పాత్రికేయుడను నీ అనుచరులు బెదిరించడమే కాకుండ సభ్యకర పదజాలంతో మాట్లాడటం తగునా అని అన్నారు గతంలో ఇక్కడ పరిపాలించిన ఏ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ఈ విధంగా వ్యవహరించలేదని దుయ్య బట్టారు, డి టాక్స్ మీద కలవర పడుతున్న మీరు, ప్రభుత్వంలో పనులు జరగాలంటే లూప్ లైన్స్ ను నిర్మించి పనులు చక్కబెట్టడం నిజం కాదా కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం దృష్టికి వెళ్లి , మందలించారనే విషయం నియోజకవర్గ ప్రజలే గుసగుసలాడుతున్నరన్న విషయం మరువద్దు. సండ్ర హయాంలో జరిగిన నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా నిలిచిందని గుర్తు చేశారు. ఇందుకు సాక్షాత్తు ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో ప్రస్తావించిన సందర్భాలు కోకొల్లని అన్నారు సత్తుపల్లి నియోజకవర్గం పరువు ప్రతిష్టలను మీ చర్యలతో దిగజారుస్తున్నారన్న విషయం ఇకనైనా గుర్తెరగడం మంచిది. మాజీ సండ్ర నీ విమర్శించే నైతిక అర్హత మీకు లేదని, ఎవరెంటో ప్రజలు ఇప్పటికే గుర్తించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, మాజీ సొసైటీ చైర్మన్ పెద్ద బోయిన మల్లేశ్వరరావు, కొరకొప్పు ప్రసాద్, ఎస్సీ సెల్ నాయకులు బొక్క వెంకటేశ్వర్లు, ఉబ్బన్న వెంకటరత్నం, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ రావుఫ్, నాయకులు అజ్మీర జమలయ్య, పాలడుగు శంకర్రావు, సోషల్ మీడియా ప్రతినిధి సిహెచ్ కిరణ్ కుమార్, రామవరపు ప్రసాద్, మాజీ సర్పంచ్ లు కుక్క అంజన్ రావు, బండి నరసింహారావు, చారుగుండ్ల సందీప్, మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, దార్ల నరసింహారావు, ఖమ్మం పాటి రమేష్, ఎనుముల రాంబాబు, గుండ్ల కోటేశ్వరరావు, వాసిని నారాయణరావు, పిచ్చిరెడ్డి ఎస్టీ సెల్ నాయకులు భానోత్ కృష్ణ (నేపాల్), బానోతు లక్ష్మణ్, బీసీ సెల్ నాయకులు ఎనుముల కోటి, ఎనుముల. శివ, చారి, శ్రీను, ఇజ్జగాని సురేష్, శ్రీను నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదకుటుంబానికి ఆర్థిక సహాయం



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
తను సంపాదించిన సంపాదన లో ఎంతో కొంత పేదలకు సహాయం చేయాలన్న ఆలోచన తనికెళ్ళ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ జర్రిపోతుల.నాగరాజు కి కల్గింది.మండలంలోని చిన్నగోపతి గ్రామానికి చెందిన జిల్లా.గురమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నధి, కోలా.లాజర్ ఇటీవల ప్రమాదశాత్ మరణించాడు.ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ గన్ మెన్ జర్రిపోతుల.నాగరాజు ఆర్థికంగా బాధపడుతున్న కుటుంబాలను ఆదివారం గ్రామానికి చేరి వారి కుటుంబాలను ఓదార్చి చెరో 25కేజీలు బియ్యం,రూ1000 చొప్పున ఆర్థిక సహాయం అందించి రెండు జతల చొప్పున దుస్తువులు అందించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు నాగరాజును అభినందించారు.పారాలీగల్ వాలంటీర్ కొవిన్ని.శేఖర్, రత్నాకర్,జిల్లా నాగరాజు పాల్గొన్నారు.

# సోదరుడు ప్రథమ వర్ధంతికి హాజరైన డిప్యూటీ సీఎం



**వైరా టౌన్ (సూర్య న్యూస్):–**
స్థానిక నియోజకవర్గ కేంద్రంలో తన సోదరుడు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తన సోదరుడు స్వర్గీయ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని వ్యవసాయ క్షేత్రం వద్ద మల్లు కుటుంబీకులైన తల్లిదండ్రులు తోపాటు తన సోదరుడు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు సమాధి వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు. స్వగ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో నాలుగు కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గాప్రసాద్, శీలం వెంకట నర్సిరెడ్డి ,దొడ్డా పుల్లయ్య, ఏదునూరి సీతరాములు, పమ్మి అశోక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

# రిటైర్డ్ ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించాలని డిప్యూటీ సీఎంకు వినతి



**వైరా టౌన్ (సూర్య న్యూస్):–**
రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని వైరాలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ నుండి ఒక శాతం అమౌంట్ ను మినహాయించి దానికి కొంత ప్రభుత్వ నిధులు కేటాయించి జీ ఓ నం186 ననుసరించి రాష్ట్ర స్థాయి లో ఒక ట్రస్టు ఏర్పాటు చేసి రిటైర్డ్ ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించాలని,అదే విధంగా పెండింగ్ లో ఉన్న నాలుగు డీ ఆర్ లు వెంటనే విడుదల చేయాలని,పీ.ఆర్.సి నివేదికను తెప్పించి వెంటనే అమలు చేయాలని,ఖమ్మం కలెక్టర్ కార్యాలయం లో ఉన్న ఎస్టిఓ కార్యాలయం రిటైర్డ్ ఉద్యోగులకు అందుబాటులో లేదని కావునా ఖమ్మం ఏస్. టీఓ కార్యాలయాన్ని టౌన్ లోకి మార్చాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించి విశ్రాంత ఉద్యోగుల సమస్యల్ని త్వరలోనే రాష్ట్ర స్థాయి లో చర్చించి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా కౌన్సిలర్ చల్లా కృష్ణా రావు,వైరా మండల కమిటీ అధ్యక్షులు పీ.సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య సూరి,కోశాధికారి పెంటయ్య మండల కమిటీ సభ్యులు వాసు దాస్ సుబ్బయ్య,వలీజాన్ పాల్గొన్నారు.

## శీనన్నకు శుభాకాంక్షలు..కూసుమంచిలో ఘనంగా "బీఎస్ఆర్" పుట్టిన రోజు వేడుకలు

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...**

మండల కేంద్రంలోని పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆ క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి (శీనన్న) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి స్వీట్ తినిపించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నా పుట్టిన రోజు వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించి నందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు ఉదయం రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీర్వాదం పొందానని, ఆయన తో పాటు ప్రసాద్ రెడ్డి, దయాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వాదిం చారని అన్నారు. మీరందరు నాపై ప్రేమను ఉంచి నేరుగా కొందరు, ఫోన్ చేసి కొందరు నాయకులు శుభాకాంక్షలు తెలియజేయడం చాలా సంతోషకరమని అన్నారు. మీ రుణం తీరలేనిది, మీ అందరికి రుణపడి ఉంటానని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తోనే మా జీవితం



ఉంటుందని, ఆయన మాటే మాకు శాసనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో పార్టీ బలోపేతం కోసం మనమంతా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, మొహమ్మద్ హాఫీజుద్దీన్, బజ్జూరి వెంకట్ రెడ్డి, పెంద్ర అంజయ్య, కంచర్ల జీవన్ రెడ్డి, చాట్ల పరుశురాం, కొండా శ్రీనివాస్ రావు, బానోతు రవికుమార్, బెజవాడ శ్రీకాంత్, జర్పుల సురేష్, చాట్ల సత్యనారాయణ, కొండా మహిపాల్, మునగంటి రాములు, వీరారెడ్డి, సైదా నాయక్, పవన్ రెడ్డి , హలావత్ చందర్ నాయక పాల్గొన్నారు.

## పేద వృద్ధులకు నిత్యవసర వస్తువుల పంపిణీ

### – అందజేసిన తహసిల్దార్ గంటా ప్రతాప్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

బియ్యం, బ్రెడ్, పళ్లు లను పెనుబల్లి తాసిల్దార్ ఘంటా ప్రతాప్ చేతుల మీదుగా పేద వృద్ధులకు, వికలాంగులకు అందజేశారు. శ్రీరామ మాతృ సేవాసమితి తుమ్మలపల్లి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఎర్రగొర్ల వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో సుమారు 130 మంది పేద వృద్ధులకు ప్రతినెల దాతల సహాయ సహకారాలతో బియ్యం, నిత్యవసర వస్తువులను అందజేస్తూ ఉంటారు. అందులో భాగంగా వియ్యం బంజర ఎస్సీ కాలనీ లో వృద్ధుడు ఇస్రాయేలుకు, వృద్ధ మహిళలకు పళ్ళు, బ్రెడ్ లు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ మాతృ సేవా సమితి అనేకమంది వృద్ధులకు అక్కున చేర్చుకుని వారికి ఆహార వస్తువులను వితరణంగా అందిస్తున్న పట్ల పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. దాతలు ముందుకు వచ్చి పేద వృద్ధులకు అనాధలకు అండగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ఆర్థికంగా చేయూతను అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. శ్రీరామ మాతృ సేవా సంస్థలో తనని కూడా భాగస్వామ్యంగా చేసుకోవాలని కోరుతూ తాసిల్దార్ గంటా ప్రతాప్ కొంత నగదు ని సమస్థ





నిర్వాహకులు ఎర్ర గొర్ల వెంకటేశ్వరావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగుండ్ల అప్పారావు, అనంత నాగేశ్వరావు, కొల్లి చంద్రం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 37 ఏళ్ళ తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు...

### – పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న విద్యార్థులు...

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...**

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1988 –89 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 37 ఏళ్ళ తర్వాత ఒకచోట కలిశారు. ఆదివారం వీరి ఆత్మీయ కలయికకు కూసుమంచి పాత జిల్లా పరిషత్ హైస్కూల్ వేదికగా మారింది. ఆదివారం ఈ పూర్వ విద్యార్థులను కొండా నరసయ్య, మాదాసు ఉపేందర్ రావు, నలగాటి ప్రసన్న రాజ్, బండారుపల్లి శ్రీనివాసరావు లు కలిసి ఒక చోట కలిపారు. అనంతరం 37 సంవత్సరాల తర్వాత కలిసిన వీళ్ళు ఒక్కసారిగా తమ చిన్ననాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. పాఠశాల రోజుల్లో ఎలా ఉండేవారు ఎలాంటి పేర్లతో పిలుచుకునే వారు వారు చేసిన తుంటరి పనులు వంటివి చెప్పుకొని మురిసిపోయారు. ఆనాడు చదువుకునే రోజుల్లో ఉపాధ్యాయులతో తిన్న దెబ్బలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఎవరెవరు ఏం చేస్తున్నారు చెప్పుకున్నారు. తమ కుటుంబాలను పరిచయం చేసుకున్నారు. 30 ఏళ్ల తర్వాత కలుసుకున్న వీరి ముఖంలో ఎంతో ఆనందం సంతోషం కనిపించింది. ఈ కలయిక తమలోని ఎంతో ఆనందం ఆత్మస్థైర్యం నింపిందని ఒకరికొకరు అలింగనం చేసుకుని చెప్పుకున్నారు. తపన ఒకచోట కలిపిన పూర్వ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకున్నారు. అదేవిధంగా విద్య అభివృద్ధికి సేవా కార్యక్రమాలకు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించాలో చర్చించుకున్నారు. పూర్వ




విద్యార్థుల సందడితో ఈ ప్రాంతం ఎంతో సందడిగా మారింది. ప్రధానోపాధ్యాయులు శ్రీరామారావు, ప్రధానోపాధ్యాయురాలు విశాలక్ష్మి, రమణమ్మ మాట్లాడుతూ.. చెడిపోని బంధం స్నేహబంధం మాత్రమేనని అది విద్యార్థి దశలోనే వెల్లివిరుస్తుందని గుర్తు చేశారు. ఆస్తులు కూడబెట్టిన రాని ఆనందం తన వద్ద చదువు నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానానికి వెళితే ఆ ఉపాధ్యాయులకి కలిగే తృప్తి అనిర్వర్చనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భారీ శ్రీనివాస్, భువనగిరి నరసింహారావు ,కలీం, సోందు, అక్కులయ్య, తిరుమలేష్, రామనాథం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టూరుకు కడ సారి నివాళి

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 2 :**





మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన ప్రముఖ సి పి యం నేత మట్టూరు భద్రయ్య అంత్యక్రియల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆదివారంమట్టూరి భద్రయ్య అంత్య క్రియలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తగడ చింతపల్లి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జిల్లా టెలిఫోన్ అడ్వైజరి డైరెక్టర్ యాసా వెంకటేశ్వరరావు, కల్లూరు మార్కెట్ మహిళా చైర్మన్ భాగం నీరజ జనార్దన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కందాళ...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మండలంలోని పాలేరు బివి రెడ్డి ఫంక్షన్ హాల్ నందు దుబ్బ తండ గ్రామ వాస్తవ్యులు బానోత్ బొజ్జ నాయక్ (లేటు) – సరోజాల,కుమార్తె సౌజన్య –చంటి ల వివాహ వేడుకకు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి నూతన దంపతులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య,మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, జిల్లా నాయకులు మల్లేడి వెంకన్న మాజి జడ్పీటీసీ రామచంద్రనాయక్ మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, బానోత్ హట్టియా నాయక్,బానోత్ శ్రీనునాయక్,వడ్యా బాలకృష్ణ,వడ్యా సైదులు,ఉమేష్,పడిశాల గోపి,నూకల మల్లయ్య, బానోత్ మహేష్,రామారావు,రామ్మూర్తి,దాసరి వెంకన్న,బానోత్ హరి నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి సారూ

### –మంత్రి పొంగిలేటికి వినతి పత్రం అందించిన రాస్కో సాంబ

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 2 :**



మండల పరిధి యర్రబోయినపల్లి, లింగాల మాజీ సర్పంచ్ మట్టూరి భద్ర య్య కుటుంబ సభ్యులను పరా మర్శించడానికి వచ్చిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డికి యూట్యూబర్ రాస్కో సాంబ యర్రబోయినపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేశారు. గతంలో యర్రబోయినపల్లి ప్రజలు పేద దళిత బలహీనవర్గాల కు చెందిన మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు అనేక మార్లు మా ఊరికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగిందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం బస్సు సౌకర్యం చాలా అవసరమని మర్యాద పూర్వకంగా తెలియజేస్తూ వినతి పత్రం అందించగా అట్టి విషయం పై సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి అతి త్వరలోనే యర్రబోయినపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఏ యం సీ మహిళా చైర్మన్ భాగం నీరజ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు, మద్దినేని లోకేష్ మద్దినేని శ్రీనివాసరావు మద్దినేని వెంకటేశ్వరరావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రపంచకప్ సాధించిన భారత జట్టుకు హృదయ పూర్వక శుభాకాంక్షలు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** మలేషియా వేదికగా గత కొద్ది రోజులుగా జరిగిన అండర్-19 మహిళల క్రికెట్ ప్రపంచ కప్ టోర్నమెంట్ లో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో సౌతాఫ్రికా జట్టు పై గెలిచి క్రికెట్ ప్రపంచ కప్ సాధించిన భారత జట్టుకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధారా అశోక్ తెలిపారు. మహిళలు ఎందులోనూ తక్కువ కాదని మరోమారు రుజువు చేసిన మహిళా జట్టు సభ్యులకు వందనాలు అన్నారు .అందులోనూ మరీ ముఖ్యంగా తెలుగు అమ్మాయి తెలంగాణ ఆడబిడ్డ గొంగడి త్రిష దేశం తరుపున ఆడటమే చాలా సంతోషం అని అలాంటిది కప్ సాధించడంలో ఆల్ రౌండర్ ప్రతిభ కనపరిచి ప్రధాన పాత్ర పోషించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని ఇలాంటి ప్రతిభ ఉన్న అమ్మాయిని ప్రోత్సహించిన త్రిష తల్లి తండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ బిడ్డ త్రిష మరెన్నో గొప్ప గొప్ప మ్యాచ్ లు ఆడి గెలిపించాలని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## అన్నప్రాసన్న వేడుకకు హాజరైన లేళ్ల వెంకటరెడ్డి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని బేతాళపాడు గ్రామంలో ఆదివారం పాలెపు సర్వేశ్వరరావు శ్రావణి ల కుమార్తె భవ్య అన్నప్రాసన్న వేడుకను నిర్వహించారు. ఈ వేడుకకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. చిన్నారి భవ్య కు అన్నప్రాసన నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకురి మధుసూదన్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,ఆర్కే నాయుడు, చౌడం నరసింహారావు, రామిశెట్టి నాగేశ్వరరావు, చౌడం లక్ష్మీనారాయణ, పుప్పాల నరసింహారావు, చలమల నరసింహారావు, తూము కృష్ణయ్య, మోహన్, వెంకటనారాయణ, చావా వెంకట రామారావు, బశి, మెంతుల కృష్ణ, బాలాజీ, సైదా, మిరియాల కిరణ్ కుమార్, బొడ్డు మల్లికార్జున్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి కొండంత అండ

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే కొండంత ఆండ అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆయన పినపాక మండలంలో పర్యటించారు. జానంపేట గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన ఓ వివాహ శుభకార్యంలో పాల్గొన్నారు. నూతన వధువు వరుడు లక్ష్మీ ప్రసన్న సందీప్ లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ నాయకులు కొరసా ఆనంద్, పేర వెంకటేశ్వర్లు, బెక్కం నరసింహారావు, పడాల రాము, పొనుగోటి చందర్ రావు, జరపల రాము నాయక్, అత్తే లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ హరీష్, సుతారపు వీరన్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయ్యి

### పేదోన్ని మరింత పేదోన్ని చేసే బడ్జెట్.

### పసలేని పనికిమాలిన నిర్మలా బడ్జెట్.

### పినపాక కాంగ్రెస్ అధ్యక్షులు రామనాదం.



**పినపాక సూర్య (మేజర్ న్యూస్)–** దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని మొదలుపెట్టినటువంటి బడ్జెట్ ఈ దేశ ప్రజల నోళ్లలో మట్టి కొట్టిన బడ్జెట్ అని పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొడిశాల రామనాధం విమర్శించారు. ఆదివారం ఆయన ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు.రూ 12 లక్షల ఆదాయము ఉన్నవాళ్లకు పన్ను మినహాయింపులో కూడా కొర్రిలు పెట్టారన్నారు.దేశంలో రెండున్నర మూడు కోట్ల జనాభా పన్ను కట్టే వారి వారికి తప్ప,బీదవానికి ఈ బడ్జెట్ వల్ల ఉపయోగం ఏమీ లేదన్నారు.దేశంలో రూ 100 ల నుంచి రూ 150 ఆదాయం సంపాదించుకొని దాంట్లోనే జీవనం సాగించే పేదవానికి ఒరిగిందేంటని ప్రశ్నించారు. పేద వాడి గురించి ఆలోచించని బడ్జెట్ అవసరమా..? ఈ దేశానికి మంచినీళ్ల లాగా రోజు ఖర్చు చేసే డీజిల్ పెట్రోల్ మీద ధర తగ్గించడం చేతకాని చెత్త బడ్జెట్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి ఒట్టి చేతులు చూపించిన పరిస్థితి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ఎంపీలు, కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ కూడా తెలంగాణకు నిధులు తీసుకు రాలేని అసమర్ధులన్నారు. ముమ్మాటికీ బడ్జెట్ చెత్తకుండీలో చెత్తలాంటిదని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రలకు మొండి చెయ్యి చూపిన బీజేపీకి భవిష్యత్ లో ప్రజలే గుణపాఠం చెప్తారన్నారు.

## సిపిఎం మండల కమిటీ సభ్యులు పరమయ్య మృతి

### ఆయన మృతి పార్టీకి తీరని లోటు

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న

### నివాళులర్పించిన సిపిఎం శ్రేణులు



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని అమరారం గ్రామానికి చెందిన సిపిఎం మండల కమిటీ సభ్యులు తోలేం పరమయ్య అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతి చెందారు. ఈ విషయం గురించి తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా నిమ్మల వెంకన్న భౌతికకాయాన్ని సందర్శించారు. పరమయ్య భౌతిక కాయంపై సిపిఎం జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. పరమయ్య మృతి సిపిఎంకు, ప్రజా పోరాటాలకు తీరని లోటని పలువురు పేరొన్నారు. ప్రజాపోరాటాల్లో చురుకైన పాత్ర పోషించారన్నారు.కూలీ పోరాటాలు, భూ పోరాటాలు ,కౌలు రైతుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారన్నారు. తద్వార ప్రజల్లో మంచి గుర్తింపు పొందారన్నారు. అనేక పోరాటాలు నిర్వహించి ప్రజల మన్నలు పొందిన ప్రసాద్ మరణించటడం బాధాకరమని, వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు . నివాళు లు అర్పించిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్, కార్యదర్శి వర్గ సభ్యులు మడివి రమేష్, మండల కమిటీ సభ్యులు నట్టి శంకరయ్య, కల్తి వెంకటేశ్వర్లు, కల్తి నాగేశ్వరరావు, పాయ శంకర్, తదితరులు ఉన్నారు.

## కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి చూపిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి గతం కంటే బడ్జెట్లో నామమాత్రంగా 0.2% పెరిగిందన్నారు. ఉన్నత విద్య కోసం 2025-2026 బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగా రూ. 47619.77 కోట్ల నుండి రూ 50077.95 కోట్లకు కేవలం ఐదు శాతం పెరుగుదలను చూపుతాయని, కానీ ఇది 5.22% ద్రవయోల్బణం రేటుకు లెక్కించినప్పుడు ఇటువంటి మార్పును చూపించదన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో ఉన్నత విద్య వాటా 1%శాతం కంటే తక్కువగా ఉందని, కానీ వ్యయాన్ని చూసినప్పుడు అంచనాలు మరింత మసకబారుతున్నాయన్నారు. ఎన్ఈపి తో ప్రభుత్వం విద్యను సరుకుగా మార్చడానికి తన చర్యల్లో వేగవంతం చేస్తుంది. ఇది సమాజంలోని సంపన్న వర్గాలకు మరింత అందుబాటులో ఉండేలా చేస్తుందన్నారు. రాష్ట్రంలో బిజెపి ఇచ్చిన హామీలైన జిల్లాకు నవోదయ విద్యాలయం, సైనిక పాఠశాలలు, ఏకలవ్య పాఠశాల, ములుగు ట్రైబల్ యూనివర్సిటీ కి నిధులు కేటాయింపు లాంటి వాటికి చోటు లేదని, రాష్ట్రాల హక్కులు లాక్కుని తన విద్యా కేంద్రీకరణ కోసం, కార్పొరేటీకరణ కోసం పూనుకుంటుందన్నారు. విద్యారంగం పట్ల కేంద్ర నిరంకుశత్వానికి వ్యతిరేకంగా దశలవారి పోరాటం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు.

## కేంద్ర బడ్జెట్ జిల్లాకు నిరాశే మిగిల్చింది

### విమానాశ్రయానికి నిధులు కేటాయించకపోవడం అన్యాయం

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)–** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో అన్నారు. జిల్లాలో నూతన విమానాశ్రయ ఏర్పాటుకు నిధులు గురించి బడ్జెట్ లో ప్రస్తావన లేదని ఆరోపించారు. మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు, జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన నిధులు కేటాయించలేదన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలు గురించి ప్రస్తావించకపడం తెలుగు రాష్ట్రాలను మోసం చేయడమేనన్నారు .కొవ్వూరు రైల్వే లైన్ కి నిధులు కేటాయించడం, ఇతర ప్రాంతాలకు కొత్త రైల్వే మార్గాల ఏర్పాటుకు నిధులు కేటాయించడంలో తీవ్ర అన్యాయం చేశారన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు పెంపును కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. దీని వలన భద్రాచలం పినపాక నియోజకవర్గాలు ముంపుకు గురవుతాయి. ముంపు నుండి ప్రజలని కాపాడటానికి అవసరమైన బడ్జెట్,ఇతర చర్యలు గురించి ప్రస్తావన లేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ గురించి పట్టించుకోలేదని విమర్శించారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌కి వ్యతిరేకంగా ఈ నెల 5వ తేదీన నిరసన ర్యాలీలు

## కేంద్ర కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 1వ తేదీన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ అనుకూల పద్ధతిలో ఉందని గతంలో రైతులకు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు బడ్జెట్లో ఎటువంటి ప్రతిపాదనలు పెట్టలేదని అందుకోసం కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ గా ఈనెల 5వ తేదీన నిరసన ర్యాలీలు సభలు నిర్వహించాలని కేంద్ర కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపునిచ్చాయి. ఆదివారం స్థానిక మంచికంటి భవన్లో బుర్ర వెంకన్న అధ్యక్షతన జరిగిన జిల్లాలో ఉన్న రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశంలో ఆయా సంఘాల నాయకులు అన్నవరపు సత్యనారాయణ, వేపాకుల శ్రీను, కలగాని బ్రహ్మాచారి, నరాటి ప్రసాదు, రేసు ఎల్లయ్య, సతీషు, సారంగపాణి, ఊక్లా నాయక్, సురేందర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యవసాయ రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల ఐదున జరిగే నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 1న ప్రవేశపెట్టిన బడ్జెట్లో రైతు గిట్టుబాటు ధర చట్టం కోసం ఎటువంటి ప్రతిపాదన చేయలేదని, లేబర్ కోడ్ రద్దు కోసం స్పష్టమైన హామీ లేదని, గ్రామీణ ఉపాధికి గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్ కేటాయింపులు తగ్గాయని వ్యవసాయ రంగానికి గ్రామీణ అభివృద్ధికి సంక్షేమానికి నిధులు భారీగా తగ్గించాలని వారు పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులను బలోపేతం చేయడానికి ఆయా సెక్టార్లో నిధులను అధికంగా కేటాయించారని కార్పొరేట్ రుణాలను భారీగా మాఫీ చేశారని వారు తెలిపారు. విద్య




వైద్యానికి ఆహార సబ్సిడీకి నిధులను గతం కంటే ఈ బడ్జెట్లో బాగా తగ్గించాలని వారు పేర్కొన్నారు. గ్యాస్ సబ్సిడీని రూ 14 వేల కోట్లు తగ్గించాలని, షెడ్యూల్ కులాలకు రూ 27 వేల కోట్లు, షెడ్యూల్ తెగలిగి రూ 17 వేల కోట్లు మేర తగ్గింపు చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2024 25 బడ్జెట్ తో పోలిస్తే ఈ బడ్జెట్ కొంత పెరిగిన పేదలకి రావాల్సిన వాటాలో భారీగా తగ్గింపు చేశారని వారు అన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరగడానికి ఈ దోహదపడుతుందని వారు తెలిపారు. కార్మిక హక్కులను కాలు రాయటానికి, కనీస వేతనాన్ని ప్రస్తావించకపోవడం సోషనీయమని వారన్నారు. 12 గంటల పని విధానాన్ని అమలు చేయటానికి, కార్పొరేట్ శక్తులకు తలుపులు తెరవడానికి, ఇది దోహదపడుతుందని వారు అన్నారు. గతంలో రైతాంగానికి ఇచ్చిన హామీలను కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి ఈ బడ్జెట్లో ప్రస్తావించలేదని వారు తెలిపారు. భీమా వంటి రంగాలు 100% ఎఫ్‌డిఐ లు అనుమతిస్తూ ఆయా రంగాలను ప్రైవేటుపరం చేయడానికి తలుపులు బార్లా చేసిందని వారు దుయబెట్టారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, రామ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సుదర్శన్ రెడ్డి సేవలు మరువలేనివి



## ఆయన మరణం తీరని లోటు

## కేజియమ్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సుదర్శన్ రెడ్డి సేవలు మరువలేనివని, ఆయన మరణం తీరని లోటని కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం ఏ రజాక్ అన్నారు.సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ లో ఎలక్ట్రికల్ ఫోర్ ఫోర్ మెన్ గా, హెచ్ ఎం ఎస్ నాయకుడిగా సుపరిచితుడైన సూదిని సుదర్శన్ రెడ్డి(68) అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైదరాబాదులోని ఒక ఆసుపత్రిలో మరణించారు. విషయం తెలుసుకున్న రజాక్ విద్యానగర్ కాలనీలో ఇంటి వద్ద సుదర్శన్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.నాయకులు ఎస్కే గౌస్,విప్లవ రెడ్డి, పోశం శ్రీనివాస్, జల్లి కిరణ్, కలవల శ్రీనివాస్ , భరత్ ,మనోహర్ రెడ్డి, షరీఫ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోడీ, నిర్మలమ్మల కేంద్ర బడ్జెట్... మేడిపండు బడ్జెట్

## సిపిఐఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ నాయకుడు సతీష్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఎనిమిదవ సారి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ వర్గాలను, పెట్టుబడిదారు వర్గాలను, మెప్పిస్తూ మధ్యతరగతి వర్గాలను ఊరిస్తూ, మసిబూసి మారేడు కాయగా మార్చిన బడ్జెట్ అని సిపిఐఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ నాయకుడు సతీష్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భగా సతీష్ మాట్లాడుతూ మౌలిక సమస్యలను వదిలేసిన, పేదలను నిరుద్యోగులను కార్మికులను వంచించిన, అధిక ధరలను ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయలేని,. బీమా రంగం లో వంద శాతం ప్రైవేటీకరణకు ఆమోదించిన బడ్జెట్ అని విమర్శించారు. ప్రతిపక్ష రాష్ట్రాలకు సవతి తల్లి ప్రేమను చూపించిన బడ్జెట్ అని, మధ్యతరగతి ఉద్యోగులకు ఆదాయ పరిమితిని రూ 12 లక్షల దాకా పెంచామని , గొప్పగా ప్రచారం చేసుకుంటున్నది. జీఎస్టీ పేరు మీద విపరీత బాదుడు, బాదుతూ వినియోగ వస్తువులన్నింటినీ ధరలు పెంచి వేశారు. ఆఖరికి పాప్ కార్న్ ను కూడా వదిలిపెట్టలేదన్నారు.. పెట్రోల్ డీజిల్ మీద అత్యధిక టాక్సు వసూలు చేసి అల్పాదాయ, మధ్యదాయ వర్గాలను విపరీత దోపిడీ చేస్తున్నారు. వీటి ఫలితంగా నిత్యవసర వస్తువులు ధరలన్నీ పెరిగి ప్రజల పై భారం పడుతున్నదన్నారు.నిరుద్యోగ సమస్య గురించి ప్రస్తావన లేదని, వ్యవసాయ ఎం ఎస్ పి గురించి కనీసం మాట లేదని, వ్యవసాయ కూలీలకు భరోసా లేదని, ఉపాధి హామీ పథకం పట్టణాలలో, పల్లెలలో అమలు చేసే కర్తవ్యాన్ని తీసుకోలేదన్నారు.అలాగే ఏపీ ప్రభుత్వానికి కూడా అరకొర నిధులు కేటాయిస్తూ, తెలంగాణలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గాని, బయ్యారం ఉక్కు పరిశ్రమకు గాని ఎలాంటి బడ్జెట్ ఇవ్వలేదు.ఒకరకంగా తెలంగాణకు మొండిచేయి చూపించారు. దేశంలోని కార్పొరేట్ వర్గాల ఆస్తులు, లాభాలు పెరుగుతున్నాయి. వారి మీద కనికరం చూపడం, టాక్సులు రద్దు చేయడం తప్ప వారి దగ్గర అధిక పన్ను వసూలు చేసే ఆలోచన లేదు.విద్యా వైద్య రంగాల కు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని, జిడిపి 6 నుండి 6.5% వుంటున్నది.గతం కంటే తగ్గినా గొప్పలు చెప్పుకోవడం చేస్తోందన్నారు.వెరసి మోడీ బిజెపి ప్రభుత్వ బడ్జెట్ కార్పొరేట్ వర్గాల బడ్జెట్. ఇది మేడిపండు బడ్జెట్ అని సతీష్ అన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి- టియూసిఐ

## జీవో నెంబర్ 51 రద్దు చేయాలి

## సిపిఐ ఎంఎల్ మాస్లైన్ జిల్లా కార్యదర్శి, టియుసిఐ,జిల్లా కార్యదర్శి




**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ ప్రగతిల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, జిల్లా 3వ, మహాసభ కేటీపీఎస్ కాంప్లెక్స్ పాల్వంచలో గోనెల రమేష్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ మహాసభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ మధుసూదన్ రెడ్డి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల వలన గ్రామపంచాయితీ లన్నీ పరిశుభ్రముగా పచ్చదనముతో కళకళలాడుతున్నాయంటే, పరిశుభ్రతతో నిత్యం వెలసిల్లుతున్నాయంటే మంచినీళ్లు కరెంటు నిరంతరం ప్రజలకు అందించడంలో కనీస వేతనాలకు నోచుకోని గ్రామపంచాయతీ కార్మికుల కష్టం దాగి ఉన్నదన్నారు.డంపు యార్డులలో, పల్లె పకృతి వనాలలో చక్కటి అహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పడటందుకు ఈ పారిశుద్ధ్య కార్మికులే ప్రధాన పాత్ర పోషించర న్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలున్నాయని, సుమారు 50 వేల మందికి పైగా ఉద్యోగులు కార్మికులు మల్టీపర్పస్ పేరుతో పనులు నిర్వహిస్తున్నారన్నారు. అనేక సంవత్సరాలుగా సమ్మెలు ఉద్యమాలు చేస్తేనే రూ 8,500 జీతం పెరిగిందని, 2023 సంవత్సరంలో కార్మి కుల జీతాలు పిఆర్సి ప్రకారం రూ 19వేలు అమలు చేయాలని కార్మికులను ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని తదిత డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా 34 రోజులు సమ్మె చేస్తే గత టిఆర్ఎస్ ప్రభుత్వం వెయ్యి రూపాయల జీతమే పెంచి కార్మిక వర్గాన్ని మోసం చేసిందన్నారు.గ్రామపంచాయతీ ఉద్యోగులకు కార్మికులకు ఏఒక్క చట్టం అమలు కావట్లేదు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ జీవోలు జిల్లా కలెక్టర్ నిర్దేశించిన వేతనాల ప్రకారం జీతాలు ప్రభుత్వం ఇవ్వట్లేదన్నారు. అనేక సంవత్సరాలుగా జీతాలు పెంచాలని గ్రామపంచాయతీ సిబ్బంది మొత్తాన్ని రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, నెల నెల వేతనాలు చెల్లించాలని, సాధారణ మరణానికి రూ 5 లక్షలు, ప్రమాద మరణానికి రూ 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అక్రమ తొలగింపులు వేధింపులు ఆపాలనే తదితర డిమాండ్ల సాధన కోసం మండల జిల్లా రాష్ట్ర స్థాయి వరకు అనేక పోరాటాలు ఉద్యమాలు ధర్నాలు ర్యాలీలు యూనియన్ నాయకత్వంలో నిర్వహించారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై నమ్మకంతో గెలిపిస్తే 14 నెలలు దాటిన కార్మికుల జీతాలు పెంచలేదన్నారు. వెంటనే జీతాలు పెంచాలని జీవో నెంబర్ 51ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభకు ముందు జెండాను యూనియన్ జిల్లా కార్యదర్శి వై గోపాలరావు ఆవిష్కరించారు. మహాసభకు ముందు అమరవీలకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, సతీష్ గోపాలరావు మాట్లాడారు. ఈ మహాసభలో, జిల్లా నాయకులు వేల్పుల రమేష్, గ్రామపంచాయతీ రాష్ట్ర నాయకులు గుగులోతు లక్ష్మణ్, కమల, నీలం భాస్కర్, ముత్తయ్య కోటి, సోడియం, కన్నారావు, కోండ్రు శీను, బంటు సంజీవరావు పార్టీ మండల కార్యదర్శి పూణెం రమేష్,నూప భాస్కర్, అమర్లపూడి రాము, కల్లూరి కిషోర్ పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటకు నష్టపరిహారం అందించాలి



**టేకులపల్లి , సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని చంద్రు తండా, రాజుతండా గ్రామానికి చెందిన రైతులు మొక్కజొన్న రైతులు ఓ కంపెనీ ఇచ్చిన సీడ్ మొక్కజొన్న పంట వేసి మొలకెత్తక నష్టపోయామని ఆదివారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ను రైతులు ఆశ్రయించారు. రైతుల వివరాల ప్రకారం..లక్కినేని సురేందర్ రావు అనే వ్యక్తి దగ్గర రాజు తండా, చంద్రు తండా గ్రామానికి చెందిన భూక్య రాజా ద్వారా గ్రామానికి చెందిన కొంతమంది రైతులు మొక్కజొన్న పంట వేసుకోవాలని సూచించడంతో తాము మొక్కజొన్న పంటను వేశామని తెలిపారు. దీంతో మొక్కజొన్న కంపెనీ డీలర్ ఫీల్డ్ కి వచ్చి మీరు మొక్కజొన్న ఆడ మగ అనే మొక్కజొన్న పంటను మిట్ట భూములలో మాత్రమే వేయాలని పొలంలో వేస్తే అవి మొలకెత్తవని మొలకెత్తిన అవి దిగుబడి రావని తెలపడంతో వాటిని రైతులు దున్నివేయటం జరిగిందని రైతులు తెలిపారు. రైతులు మొక్కజొన్న పంట వేసిన నష్టపోయామని తెలిసి తమకు ఈ మొక్కజొన్న గింజలను ఇచ్చిన సదరు వ్యక్తిని ఆశ్రయించడంతో గ్రామ సమీపంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ కూర్చోవడం జరిగిందని, ఆ పంచాయతీలో రైతులు తమకు ఎకరానికి 20వేల రూపాయల నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు. హనుమకొండకు చెందిన ఓ కంపెనీ డీలర్ రాజారెడ్డి వివరణ కోరగా.. టేకులపల్లి మండలంలోని 250 ఎకరాలకు విత్తనాలు ఇచ్చామని, వారికి గడ్డి మందు, ఎకరానికి రూ 10వేల పెట్టుబడి సాయం అందించామని తెలిపారు. ముందుగానే మేము చెప్పిన భూమిలోనే పంట వేయాలని తెలిపామన్నారు. కానీ రైతులు పంట పొలాల వేయడంతో మొక్కజొన్న మొలకెత్తలేదు అన్నారు.గడ్డి మందు, పురుగుమందు పిచికారి కోసం మేము రైతులకు ఇస్తామని అందులో భాగంగానే రైతులకు విత్తనాలు ఇచ్చే ముందు రైతులు మొక్కజొన్న ఆడ మగ పంటలను మెట్ట భూములను మాత్రమే వేయాలని పొలంలో వేయకూడదని రైతులకు సూచించడం కూడా జరిగిందని తెలిపారు. ముందుగానే రైతులకి అవగాహన కల్పించినట్లు డీలర్ రాజారెడ్డి తెలిపారు.టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ వివరాల ప్రకారం.రైతులను మోసం చేసే వ్యక్తులు ఎంతటి వారైనా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, రైతులు కూడా వ్యవసాయ శాఖ అనుమతులు తీసుకునే విత్తనాలు నాటుకోవాలని అన్నారు.

# మట్టూరు భద్రయ్య మృతదేహం పై ఎర్రజెండా కప్పి నివాళులర్పిస్తున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని

- ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు భద్రయ్య
- సంస్మరణ సభలో సిపిఎం నాయకులు ఘన నివాళులు
- భద్రయ్య కు కడసారి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 2 :**
సిద్ధాంతాలను నమ్మి తుది శ్వాస వరకు ఆదర్శ కమ్యూనిస్టు యోధుడిగా మట్టూరు భద్రయ్య నిలిచారని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు మండల పరిధి లింగాల గ్రామంలో ఆదివారం సిపిఎం పార్టీ తరఫున సీనియర్ నాయకులు మట్టూరు భద్రయ్య సంతాప సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఒక మంచి కమ్యూనిస్టు ఎలా ఉంటారనే పదానికి భద్రయ్య ఆదర్శనీయమన్నారు కమ్యూనిస్టులకు కష్టకాలం ఎదురైనప్పుడు సైదాంతిక ఆలోచన ఉన్నవారే నిలకడగా ఉంటారని అవగాహన లోపం ఉంటే బెదిరిపోయి పార్టీలు మారుతారని అన్నారు కమ్యూనిస్టులకు ఓట్లు సీట్లు ముఖ్యం కాదని ఉన్న పేదవారి సమస్యలే ముఖ్యమని తెలిపారు భద్రయ్య తన రాజకీయ జీవితంలో ధైర్యంగా నిలబడి పార్టీ కార్యకర్తలను కాపాడుకోవడంలో ముందుండే వారన్నారు సిపిఎం పార్టీలో భద్రయ్య నడిచిన బాటను ఆదర్శంగా తీసుకోవాలని పార్టీ శ్రేణులకు తమ్మినేని పిలుపునిచ్చారు ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ సిపిఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు మాచర్ల భారతి ఉమ్మడి ఖమ్మం



జిల్లా పార్టీ కార్యకర్తలు నున్న వెంకటేశ్వరరావు మచ్చా వెంకటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు అంత వరకు ముందు భద్రయ్య మృతదేహంపై తమ్మినేని తో పాటుగా ఆ పార్టీ నాయకులు ఎర్రజెండా కప్పి కడసారిగా ఘనమైన నివాళులర్పించారు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కూడా భద్రయ్య మృతదేహం పై కడసారిగా పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు నివాళులు అర్పించిన వారిలో సిపిఎం సిపిఐ నాయకులు ఎం సుబ్బారావు శీలం సత్యనారాయణ రెడ్డి మాదాల గోపాలరావు తన్నీరు కృష్ణార్జునురావు దండు ఆదినారాయణ వేము రాంబాబు దామల దయాకర్ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

-రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



వైరా టౌన్ (సూర్య న్యూస్):- మండల పరిధిలోని విప్పలమడక, గరికపాడు దాచాపురం గ్రామాలలో ఆదివారంరాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూఈనెల 15 లోపు పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని అన్నారు.రైతులు ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఫోన్లో సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిర రమ్మ ఇల్లు ఇస్తామని తెలిపారు.గన్నవరం గొల్లపూడి గ్రామాలలో 80 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని దానిని అర్హులైన పేదలకు అందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మాజీ రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్,సీనియర్ పాత్రికేయులు పారుపల్లి కృష్ణారావు,మండల కాంగ్రెస్ నాయకులు సైదులు,రహీం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం డివిజన్ స్థాయి 10వ తరగతి విద్యార్థులకు "ప్రేరణ భవిష్యత్తు మార్గదర్శక" తరగతులు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ఖమ్మం డివిజన్ పరిధిలో వసతి గృహాలలో ఉంటూ పదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఖమ్మం నగరంలోని కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాలలో "ప్రేరణ భవిష్యత్తు మార్గదర్శక తరగతులను" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ హాజరయ్యారు. ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ప్రభుత్వ వసతి గృహాలలో అందిస్తున్న సౌకర్యాలను అందిపు చ్చుకొని, పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని, మీకు, మీ తల్లిదండ్రులకు వసతి గృహ సంక్షేమ అధికారులకు డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకురావాలని, పబ్లిక్ పరీక్షల్లో 10 గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థులకు డిపార్ట్మెంట్ పరంగా ఆర్థిక సహకారం అందిస్తామని, కార్పొరేట్ కళాశాల అడ్మిషన్లు ప్రాధాన్యత ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా చకుముకి టాలెంట్ టెస్టులో జిల్లాలో మొదటి బహుమతి పొందిన బాలుర వసతి గృహం(బి), ఖమ్మం విద్యార్థి వై.హర్షవర్ధన్ ను సన్మానించారు.ఖమ్మం డివిజన్లోని పదవ







తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 169 మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు, ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆరు సబ్జెక్టుల తరగతులు నిర్వహించటం జరిగింది .హిందీ సబ్జెక్ట్, రెడ్డి భాస్కరరావు, గణితం షేక్ నాగుల్ మీరా, జీవశాస్త్రం రంజిత్ కుమార్, ఆంగ్లం శోభన్ బాబు, భౌతిక శాస్త్రం చంద్రశేఖర్, సైకాలజీ తాల్లూరి సృజన్ కుమార్ బోధించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ సంక్షేమ అధికారి ఎండి.అబ్దుల్ రవూఫ్, వసతి గృహ సంక్షేమ అధికా రుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు, వసతి గృహ సంక్షేమ అధికారులు యం.ఝాన్సీ రాణి, కె.మురహరి, యన్.విజయ, జి.వినోదా, టీ.స్టాలిన్, వై.మల్లారెడ్డి, యస్.వెంకటరెడ్డి, యండి.సత్తార్, యం.కోమలి, అశ్రపున్నిషా బేగం, జి.వరలక్ష్మి, జి.శ్రీనివాస్, ఆర్. నాగరాజు, యం.శ్రీధర్, ఆర్.వోదేలు, టి.బాలకృష్ణ నాలుగో తరగతి పాల్గొన్నారు.

# మేడా రాణికి నివాళులర్పించిన వైరా జర్నలిస్టులు



వైరా టౌన్ సూర్య న్యూస్):- మండల పరిధిలోని విప్పలమడక గ్రామంలో దిశ నియోజకవర్గ పాత్రికేయుడు మేడాసంపత్ మాతృమూర్తి మేడా రాణి మృతి చెందడంతో వైరా జర్నలిస్టులు ఆదివారం విప్పలమడక గ్రామంలో పాత్రికేయుడు స్వగ్రహం నకు వచ్చి మేడ సంపత్ కుటుంబాన్ని పరామర్శించారు.ముందుగా మృతురాలు మేడా రాణి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. నివాళులర్పించిన వారిలో సీనియర్ పాత్రికేయులు పారుపల్లి కృష్ణారావు,టీవీ9 రాజారావు,ఎన్ టీవీ శ్రీను, సూతకాని ప్రేమ్ చంద్,ఐ న్యూస్ రవి,అక్కిశెట్టి శెట్టి రవితేజ తదితరులు ఉన్నారు.

# లక్షల డబ్బులు వేల గొంతులు మాదిగల కరపత్ర ఆవిష్కరణ



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ నందు, ఆదివారం ఎం ఎస్పి జిల్లా అధ్యక్షుడు తూరు గంటి అంజయ్య మాదిగ, కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది. మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం లక్షల డప్పుకులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన ఫిబ్రవరి 7 తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని మాదిగలు ప్రజలారా తరలిరండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి సతీష్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి పగిడిపల్లి ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాటిబండ్ల ప్రసాద్, మంద రాజు, నండ్రు వెంకన్న, కోట రాంబాబు, గోపి, సత్యనారాయణ, వంగూరి రమేష్, సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గోళ్లపాడులో స్వామివారి ప్రతిష్ఠ వేడుకకు.. రూ. 50 వేలు పంపిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

-ఆలయ కమిటీ బాధ్యులకు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్

-తన వంతుగా రూ. 20 వేలు ఇచ్చిన కొప్పుల



**ఖమ్మం (సూర్య బ్యూరో):** గోళ్ళపాడు గ్రామంలో శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవం ఈనెల మూడవ తేదీన నిర్వహించనుండగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి.. అపార దైవ భక్తితో, ఆధ్యాత్మిక చింతనతో రూ. 50 వేలు పంపారు. ఈ మేరకు.. కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ ఆలయ కమిటీ బాధ్యులకు ఆదివారం ఆ నగదును అందజేశారు. అలాగే.. తన వంతుగా రూ. 20 వేలను ఆ స్వామివారి సేవ కోసం అందజేసి.. తన భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గారు పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉన్నారని.. అయినప్పటికీ తన ద్వారా స్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవం కోసం ఈ మేరకు నగదు పంపినట్లు తెలిపారు. ఆ దేవుడి కటాక్షం.. ప్రజలపై సదా ఉండాలని.. ఈ దైవకార్యం ఫలప్రదం కావాలని ఎంపీ గారు ఆకాంక్షించినట్లు తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు, ప్రజలు ఖమ్మం ఎంపీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో..: మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు మక్కా శేఖర్ గౌడ్, మద్ది కిషోర్ రెడ్డి, పోలేపల్లి మాజీ సర్పంచ్ కూర్మా రావు, తనగంపాడు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ శ్రీను, ఎం వెంకటాయపాలెం మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగా శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రామయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్, నాయకులు పాపా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంతులు నాయక్.. పలువురు కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.